TF

# ఐక్య ఉపాధ్యాయ

సంపుటి 4 ★ సంచిక 11 ★ నవంబరు 1978




విచ్చుకత్తుల బోనులో విలవిల లాడుతున్నది విద్యాబాల
విముక్తి సాధింప ప్రతినబూను, యీ బాలల పండుగవేళ !

...ధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ అధికార పత్రిక
...CIRCULATED TELUGU EDUCATIONAL MONTHLY ...

# పాఠకుల అభిప్రాయాలు

అవకతవక విధానాలకు
అద్దంపట్టే కార్టూన్లు ?
అధ్యాపకులను జాగ్రత్తపరచే
అభినవ నీతిచంద్రికలు
క్రొత్తక్రొత్త రీతులలో
ఉత్తేజపరచు గేయాలు !
విజ్ఞాన కాంతుల విరజిమ్మే
వివిధ శీర్షికల దీపికలు
సమయోచితముగ మెరుగులు దిద్దే
సంపాదకులకు జేజేలు ! !

— డి. సుబ్బారావు, సింగరాయకొండ.

పత్రిక ఉపాధ్యాయులకు ఎంతో సహాయకారిగా ఉన్నది. మన పత్రిక చిరకాలం వర్ధిల్లాలని ఆకాంక్షిస్తున్నాను.

—యల్. మల్లారెడ్డి, భువనగిరి

అక్టోబరు ముఖచిత్రం మమ్మల్ని బాగా ఆకర్షించింది. సన్మానం, ఆదర్శపాఠశాల గేయాల్ని వ్యంగ్యస్ఫూర్తితో అందించిన రచయితలకు నా అభినందనలు.

—షేక్ ఇమాంమొహిద్దీన్, హనుమంతునిపాడు.

అక్టోబరు కార్టూన్ పాఠకుల్ని విశేషంగా ఆకర్షించింది. 'అభినవ నీతిచంద్రిక' చైతన్య ప్రతిబింబంగా ఉంది. 'నియమ నిబంధనలు' సందర్భోచితంగా ఉన్నాయి. గేయాలిక సరేసరి.... బాగా ఆకట్టుకున్నాయి.

—ఎన్. విష్ణుమూర్తి, ఎల్లికల్లు.

'దీపావళి'లో చావని నరకాసురుల్ని చిత్రించారు 'సన్మానం' సెటారికల్ హ్యూమర్‌తో హృద్యంగా ఉంది. విద్యారంగంపై యాజమాన్యం వ్యాసం మేధావుల మెదడుకి మేతనిచ్చింది.

—ఎన్. చక్రపాణి, కల్వకుర్తి.

ముఖచిత్రం అత్యాకర్షణీయంగా ఉంది. విజ్ఞానవీధి చైతన్యం కలిగించేదిగా ఉంది.

—పి. వెంకటరెడ్డి, నడిగూడెం

పత్రిక సర్వాంగసుందరంగా వెలువర్చుతున్నందుకు సంపాదకుల్ని అభినందిస్తున్నాను. ఘెదటికి పట్టిన దుమ్మును ధూళిని తొలగిస్తున్నది బ్రెయిన్‌వాష్

—శ్రీహరి, పెదకావర్తి.

# సంపాదక లేఖలు

## కంటిన్‌జెన్సీ ఉద్యోగుల యిక్కట్లు

ప్రభుత్వ పంచాయతీరాజ్ సంస్థలలో పనిచేయు కంటింజెన్సీ ఉద్యోగుల జీవితం, 25 సం॥లు సర్వీసు చేసినా ఎట్టి ప్రమోషన్ లేక "గొర్రె తోక బెత్తెడు" సామెతలా నికృష్టంగావుంది. పైతరగతి పోస్టులలో ఖాళీలు వచ్చినపుడు ఎంప్లాయ్‌మెంట్ ద్వారా క్రొత్త వారిని నియమించుట దప్ప ఇన్‌సర్వీసు ఉద్యోగుల్ని ప్రమోట్ చేయని దుస్థితి అమల్లో ఉంది.

ప్రక్కరాష్ట్రమైనతమిళనాడులో అన్నియాజమాన్యాల్లోఉన్న కంటిన్‌జెన్సీ ఉద్యోగులకు, 5 సం॥లు పూర్తికాగానేసర్వీసు భద్రత ప్రమోషన్లు మొదలగు సదుపాయాలు జి.ఓ ఎం.ఎస్.నెం.(52_244 ఆదేశాలతో కల్పించారు. అలాగే జి.ఓ.యం.యస్ నెం: 398 తో 1-5-78 నుండి నూతన స్కేళ్ళను ప్రకటించి అమలుపరుస్తున్నారు

ఆవిధంగానే ఆంధ్రప్రదేశ్‌లో గల కంటిన్‌జెన్సీ స్టాఫ్‌కు సౌకర్యాలు కల్పించాలని పలుమార్లు మంత్రులకు, అధికారులకు విజ్ఞప్తి పత్రాలు పంపినా అరణ్యరోదన తప్ప మా సంగతి పట్టించుకొనటం లేదు.

నల్గొండజిల్లా కేంద్ర ప్రాథమిక పాఠశాలల్లో పనిచేస్తున్న పార్ట్‌టైం వాచ్‌మేన్‌లను ఫుల్‌టైం వర్కర్లుగా తీసుకొని వారికి రు 69-90 వేతనం మాత్రం ఇస్తున్నారు. వారికి నాల్గవతరగతి ఉద్యోగులుగా పరిగణించి, సర్వీసు భద్రత కల్పించాల్సిందని పలుమార్లు డిమేండ్ చేసియున్నాము.

అలాగే ఆ పాఠశాలల్లో పనిచేయు స్వీపర్లకు అనాది నుండి నేటివరకు రు 10-50 వేతనం మాత్రమే ఇస్తున్నారు. నేటి అధిక ధరల్లో వారెలా బ్రతకాలో మరి.

కాన యీ విషయాలన్నీ గణనలోకి తీసుకొని కంటింజెన్సీ వారికి ఉద్యోగభద్రత, ప్రమోషన్లు, జీవన వ్యయసూచిక ననుసరించి జీతాలు నిర్ణయింపవలసిందిగా కోరుతున్నాను.

తిరందాసు రాములు,
ఉపాధ్యక్షులు, రాష్ట్ర కంటింజెన్సీసంఘం

## డి. యస్. సి. లో పక్షపాతం

హిందీ పండితులు అనేకులు అన్‌ట్రైన్డ్ కేడర్‌గా యు.పి. స్కూళ్ళలో నాల్గయిదు సంవత్సరాల నుండి పనిచేస్తున్నారు. జడ్ పి. వారు డి.యస్.సి.కి పిల్చి ట్రయినింగు కాలే చేయటంలేదు.

అల్గే సందర్భంగా తెలుగు పం... పోయినా సెలెక్ట్ అవుతున్నారు. వారికొక

(మిగతా మూడవ కవరు పే

IKYA UPADHYAYA

Life Subscription 116-00
Yearly ,, 10-00
Single Copy 1-00

Ikya Upadhyaya
Akulavari Street,
Vijayawada-2
520002

# ఐక్య ఉపాధ్యాయ

సంపాదకవర్గం:
మైనేని వెంకటరత్నం
(ప్రధాన సంపాదకుడు)
కోడూరు నారాయణరావు
అప్పారి వెంకటస్వామి

సంపుటి 4 నవంబరు 1978 సంచిక 11

# వసివాడిపోతున్న పసిబాలలు!

సంపాదకీయం

'నేటి బాలలే రేపటి పౌరులు' – కాని వారి పరిస్థితి దిగజారిన గడం మూరేళ్ళాయుస్సుగా వుంది.

నవంబరు 14 బాలల దినోత్సవం: నిజమే మరి.

పైగా నెహ్రూ జన్మదినోత్సవమే బాలల దినోత్సవంగా పరిగణింపబడుతున్నది

అందులోనూ ఈ సంవత్సరం 'బాలల సంవత్సరం'గా యు.యన్.ఓ ప్రకటించింది.

'అంగట్లో అన్నీవున్నా అల్లుడి నోట్లో శని' అన్నట్లు, దీని వల్ల పసివాళ్ళకు ఒరిగి పడుతున్నదేమీ లేదు.

* * *

ముప్పైయేళ్ళ కాంగ్రెసు పాలన తర్వాత, నూతన జనతా ప్రభుత్వం అధికారం స్వీకరించిన తర్వాత కూడా బాలల పరిస్థితి 'ఎక్కడ వేసిన గొంగళి అక్కడ'గానే ఉంది.

— అదే దుర్భర దారిద్ర్యం! అదే పోషకాహారలోపం! అదే అంధకార బంధురం! అదే అవిద్య....అజ్ఞానం....అనారోగ్యం!

ఇవి మనమాటలుగావు. నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ న్యూట్రిషన్ వారి పరిశీలనలో తేలిన అంశాలు.

— మనదేశంలో పుట్టిన పిల్లల్లో 100 కి 40 మందికి 5 సంవత్సరాలు నిండకుండానే నూరేళ్ళూ నిండుతున్నాయి. ఈ మరణాలలో 50 శాతం సరయిన తిండి లేకపోవటం వల్లనేనని వారి పరిశీలనలో తేలింది.

— ఇక బ్రతికిన వాళ్ళల్లో కూడా 'ఎ' విటమిన్ లోపంవల్ల సంవత్సరానికి 10 లక్షల మంది బాలలు అంధులవుతున్నారు. వీరు గాక ప్రసవ సమయంలో సరయిన వైద్యసౌకర్యం లేక ఇంకెందరో పుట్టు గ్రుడ్డులవుతున్నారు. 'రేచీకటి' ఇతర దృష్టి దోషాలవల్ల మరెన్నో లక్షలమంది 'సగం గ్రుడ్డివారు' గా బ్రతుకీడుస్తున్నారు.

ఈ విధంగా సమాజ నిర్లక్ష్యంవల్ల, పాలక వర్గాల అలక్ష్యం కోట్లాది బాల బాలికల జీవితమంతా అంధకార బంధురమైవున్నది.

పోషకాహారం సంగతి అలావుంచి, కనీసహారం కూడా లేకపోవటంవల్ల శరీరనిర్మాణంలో ఎదురయ్యే దుష్ఫలితాలేగాక మెదడు పెరుగుదలలో, గ్రహణశక్తిలో, మేథోస్థాయిలో కూడా తీవ్రమైన ఆటంకాలు ఏర్పడుతున్నాయి. రోగ నిరోధకశక్తి లేకపోవటంతో అతి చిన్న జబ్బులు కూడా వారిని బలితీసు కొంటున్నాయి. అంటు వ్యాధులు సుడిగాలుల్లా చుట్టు ముట్టుతున్నాయి.

5 సం.ల వయసుగల బాలలస్థితి అలావుంచి, ఆ తర్వాత వయసుగల పసివాళ్ళ సంగతికూడా అంతకు మించేమీ లేదు.

వాళ్ళ స్థితి గాలిబ్రతుకుగానే వుంది

బడియీడు గల బాలబాలికలెందరో విద్యాగంధం లేక బయటే తిరుగుతున్నారు. బళ్ళలో ప్రవేశించిన వారుకూడా గ్రామప్రాంతాల్లో సంవత్సరం గడిచేసరికి 15 శాతం బడి మానుకొంటున్నారు. 5 వ తరగతికి చేరేసరికి ఆ శాతం 65 కు పెరుగుతున్నది.

మరి వాళ్ళంతా ఏమైనట్టు ?

పొట్టకూటి కొరకు ఏ జీతగాళ్ళగానో, ఏ దుకాణాల్లోనో ఫ్యాక్టరీలలోనో బలిపశువుల్లా చిక్కుకుపోతున్నారు.

అదీ దొరకనివాళ్ళు బిచ్చగాళ్ళుగా.... బికారులుగా మారిపోతున్నారు.

బావ కడుపుల్తో.... పుల్ల కాళ్ళతో.... మురికి దేహాలతో జీవచ్ఛవాల్లా బ్రతుకుతున్నారు.

—అదీ యీ దేశంలోని బాలల దుస్థితి! దుర్భర పరిస్థితి!

వారిని యీ దుస్థితినుండి కాపాడే మౌలికమైన మార్పులు తేకుండా ఎన్ని బాలల దినోత్సవాలు చేసినా అవి నామమాత్రమే అవుతాయి.

విరిసే గులాబీలనీ, వికసించే మల్లెలనీ, ముగ్ధమోహనమైన ముద్దబంతి పూలనీ ఎన్ని పేర్లుపెట్టినా అదంతా ఉత్త కంఠశోషే అవుతుంది. ఊకదంపుడే అవుతుంది.

మరి గులాబీలలాంటి, మల్లెలవంటి, ముద్దబంతి పూలవంటి బాలల ప్రపంచం లేదా ?

ఉన్నది. ఆ విషయం ఎన్నో పత్రికల్లో వచ్చింది. ఎందరో కళ్ళారా చూసివచ్చారు.

అదే సోషలిస్టు దేశాల్లో ఉన్న బాలల ప్రపంచం.

అక్కడి పిల్లలు మల్లెలు....విందు జాబిల్లులు.

లేడి పిల్లలల్లే చెంగుచెంగున ఎగురుతూ, చక్కని ఆరో

# అంకెల పుట్టుక

కె. బ్రహ్మాజీరావు, రాజమండ్రి

గణితమునకు మూలము 1 నుండి 9 వరకు గల అంకెలు మరియు సున్న. ఈ అంకెలతో ఎంత పెద్ద సంఖ్య అయినా వేయ గలము. సంఖ్యా జ్ఞానము పొందగలుగుచున్నాము ఈ అంకెలను భారతీయులు తొలుత కనిపెట్టినా ప్రచారము లోనికి తెచ్చినది అరబ్బులు. అందుచే మనము వాడుచున్న యీ అంకెలు అరబ్బిక్ అంకెలుగా పేరుపొందాయి. ఈ అంకెలను మనము ఎందుకు యిలా వేస్తున్నాము ? ఏ సూత్రము నాధారముగా చేసికొని యీ అంకెలు రూపొందించబడినవో తెలిసికొందాము.

అంకెలు కోణముల సంఖ్యనుబట్టి యీ క్రింది విధముగా రూపొందించబడినవి.

1234567890

కోణములు లేనిది సున్న. యీ అంకెలు కాలక్రమేణా మనమిప్పుడు వాడుచున్న అంకెలుగా రూపాంతరము చెందాయి.

కోట సమితిశాఖ : నెల్లూరు జిల్లా యు. టి. యఫ్. కోట సమితిశాఖ అధికారుల సమన్వయ సమావేశం 17-9-78 తేదీ సమితి కార్యాలయంలో జరిగింది. సదరు సమావేశపు చర్చలలో శ్రీ బి.డి.ఓ శ్రీ యి. ఓ. (విద్య) యు. టి. యఫ్ ప్రధాన కార్యదర్శి షేక్ సాబ్జాన్, ఉపాధ్యక్షులు శ్రీ కె. సుందరరామయ్య, శ్రీ ఆర్. భాస్కరరెడ్డి పాల్గొన్నారు, మొత్తం 38 సమస్యలపై చర్చలు జరిగినవి.

గ్యంతో, విద్యావకాశాలతో, బుద్ధివికాసంతో, కళ్ళనిండా కాంతితో ఉజ్జ్వల భవిష్యత్తుపైపు పురోగమిస్తున్న ఆనందమయ ప్రపంచమది.

అక్కడలేని ఆటలేదు. పాటలేదు. కిలకిలలాడుతూ....కల కల నవ్వుతూ....విద్యా వ్యాసంగంలో మునుగుతూ చీకు చింతలు దరిజేరనీయని ఆదర్శ ప్రపంచమది.

బిడ్డ తల్లిగర్భంలో పడిన దగ్గరినుండి అక్కడి ప్రభుత్వం వారి ఆరోగ్యంపైన ప్రత్యేక శ్రద్ధ చూపుతుంది. పుట్టి పెరిగేదాకా అన్నిజాగ్రత్తలూ తీసుకొంటుంది. తిండి, బట్ట, విద్య, ప్రయాణాలు సినిమాలు, విహారయాత్రలు అన్నీ ఉచితంగా సమకూరుస్తుంది.

సోషలిస్టు రాజ్యాలన్నిటా బాలలు ప్రత్యేక హక్కులుగల ఒక వర్గం.

అది వారిపాలిట స్వర్గం !

అందుకే యీ బాలల పండుగనాడు, బాలల సర్వతోముఖాభివృద్ధి, వారి ఉజ్జ్వల భవిష్యత్తు కోసం ప్రభుత్వం మాటలు మాని చేతలకు పూనుకోవాలి. ఊకదంపుడు ఉపన్యాసాలుగాక, ఆచరణలో వారి సంక్షేమానికి కృషిచేయాలి. అందుకు ప్రజలు, తలిదండ్రులు, ఉపాధ్యాయులు సమైక్యంగా కృషిచేసి ప్రభుత్వంపై వత్తిడితేవాలి.

★

# ఉపాధ్యాయుని బిడ్డపై రౌడీల హత్యా ప్రయత్నం

## దోషులను శిక్షించాలని యు.టి.యఫ్. డిమాండ్

ప్రకాశం జిల్లా చీమకుర్తి జడ్ పి. హైస్కూలు ప్రధానోపాధ్యాయులగు శ్రీ యన్. గురవయ్యగారి కుమారుడగు యన్. శరత్ బాబు (II బి.యస్.సి) గాఢనిద్రలో ఉన్న సమయాన 18-10-78 రాత్రి తెల్లవారుజామున ముఖంపై యాసిడ్ పోసి రౌడీలు హత్యా ప్రయత్నం చేయటం జరిగింది. ప్రస్తుతం ఆ విద్యార్థి గుంటూరు జనరల్ హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్నాడు. కన్ను ప్రమాదావస్థతో ఉంది. ముక్కు, ముఖం మాడి ఆకారం మారింది. నొసటిపైన రక్తనాళం తెగి కుట్టు పడింది.



పై ఘటనతో వికృతరూపం పొందిన తమ బిడ్డ భవిష్యత్తు గూర్చి వారి కుటుంబం తీరని దుఃఖంలో మునిగిపోవటమేగాక ఉద్యోగవర్గాలలో రక్షణలేదనే భయం వ్యాపించి ఉంది.

కాన యీ విషయం తక్షణం విచారించి, దోషులను శిక్షించి ఆ ఉపాధ్యాయ కుటుంబానికి అన్నివిధాలా రక్షణ కల్పించవలసిందిగా డిమేండ్‌చేస్తూ రాష్ట్రశాఖ ప్రకాశంజిల్లా కలెక్టరుగారికి టెలిగ్రాం ఇచ్చింది. రాష్ట్రంలోని అన్ని జిల్లాశాఖలూ పైవిషయం తెల్పుతూ జిల్లా కలెక్టరుకు లెటర్లు పెట్టవలసిందిగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోరుతున్నారు.

## సంతాపం

విశాఖ జిల్లా శాఖ ప్రధాన కార్యదర్శి శ్రీ అలకం బాబూరావుగారి తల్లి మహాలక్ష్మిగారు మరణించారు.

నల్గొండ జిల్లాశాఖ ప్రధాన కార్యదర్శి శ్రీ పి. సత్యనారాయణగారి తండ్రి వెంకటరత్నంగారు ఆకస్మికముగా మృత్యువాతబడ్డారు.

తూ.గో. జిల్లా అమలాపురం సమితి శాఖ కార్యకర్త జి. అగ్రహారం సెంటరు కార్యదర్శి శ్రీ యన్. నరసింహం గారి భార్య శ్రీమతి అనసూయగారు అకాలమరణం చెందేరు.

వారి కుటుంబాలకు వాటిల్లిన తీవ్ర నష్టానికి బాధను వ్యక్తంచేస్తున్నాము. వారిమరణానికి సంతాపం ప్రకటిస్తున్నాం.

# కథలు గేయాలు!

## బాలల పండుగ

రచన — వసంత, వరద.

"నేటి బాలలే రేపటి పౌరులు" — పెద్దల ఉవాచ.
అందుకు కావాలిగదా చక్కని చదువులు!
నిరుద్యోగులుగా మార్చే ప్రస్తుత విద్యావ్యవస్థ
కల్గిస్తున్నది జనతకు తీరని అవస్థ!
అసంపూర్ణం, అశాస్త్రీయమైన విద్యలు మాకొద్దు
సౌశీల్యం, సంపదలను కూర్చు చదువులే ముద్దు
అస్తవ్యస్తమైన నేటి విద్యావిధానం మారాలి
ప్రతిపౌరుని జాతిరత్నంగా రూపొందించేది కావాలి
గురుశిష్యులిర్వురు గర్వపడే రోజు రావాలి.
అప్పుడు....ఎంతో విందుగ
సంతోషం మామది నిండగ
జరుపుకుంటాం బాలల పండుగ!

## సాయమందించు!

శ్రీ ఎస్. ఆర్. కదలి, వేంద్ర

గంగ పొంగి
వంగ భూమి
భంగ పడె!
  మున్నెన్నడూ ఎరుగని
  నష్టమది! కష్టమది!
మున్నూరు ముంపు
ప్రపంచంతో తెంపు
కూడు గుడ్డ నీడ పోయి
  — సర్వం జలమయం
  అంతా అయోమయం!
మొన్న మనకు వచ్చిన
ఉప్పెనప్పుడు
చప్పున వచ్చి
లక్షల నిధి నిచ్చి
ఆపదలో ఆదుకున్న
ఆపద్బాంధవులు వారు
  వారికి వచ్చిన కష్టం
  కష్టజీవులందరికీ కష్టం
  విజ్ఞతతో కృతజ్ఞతతో
  కదులు భాయీ.... వేగంగా కదులు
నీవిచ్చే ప్రతి రూపాయీ
చిరునవ్వు తెస్తుంది అక్కడి పాపాయికి
శక్తికొద్దీ సహకరించు!
సోదరులకు సాయమందించు!

## బత్కనేర్వని!

—శ్రీ వి. చంద్రమౌళి, మ.నగర్ జిల్లా

దండంబెత్తి పంతులయ్యా! దండం! అమ్మగారిపై బాగలేక పట్నం బోయింద్రన్నరు! ఎన్నడొచ్చిన్రు? పైసల్గూడ బాగనే కర్సుగావొచ్చు, శానోజులున్నుంచి నవుస్తుండె. ఇట్లొచ్చెటప్పుడు మీ యింటి ముంగిల్నించొస్తి మీ పిలగాడు వాకిట్లగననుండె. నర్దయి నట్టుండె.... సీదుకుండె. పైగూడ ఏమంత ఎక్కల్గ లేదు.

ఇల్లు హాల్‌గూడ ఏ సుంత బాగలేదు. పడమటి గోడ పడి పోయిందని గనుపడుంది తొంగిచూస్తె, తెలిస్తి. మీకింత సుట్కున్న ఇల్లు దొర్కిందిగని.... ఇంతకుముందున్న పంతుల్లకు అదిగూడ దొర్కలేదు. ఒక్కర్కి దొర్కిందిగని ఎన్మిది రోజ్లున్నడో లేదో చౌకాయ్నకు గావల్నని ఖాలి జేయించిన్రు. ఇంగగిట్లే అద్దావోల్లు ఉంకొస్తె మీ యిల్లుగూడ దక్కుతదో లేదో!

అన్ని నరేగని పంతులూ! కొమ్మూర్లల్ల పోలీసోల్లకు, దవ ఖానోల్లకు సర్కారు ఇండ్లు గట్టిందిగని! పంతల్లకిండ్లు గద్తలేదు? సర్కారు గొడ్డువోయింది పంతులూ! బడివెట్టనీకెనే ఇల్లుగద్తలేదు! ఇంగమీకేం ఇల్లుగద్రది?

నేచిన్నగున్నప్పట్నుంచి సూస్తుండ, ఈ ఊర్లబడి గల్లిగల్లికి మారింది. నిరుడున్నకాడ యీ యేసుండదు, ఈ యేసున్నకాడ ముందుకుండదు మసీద్ల ఎప్పట్నుంచో నడ్పుతున్రి. అదికూలనీకె తయారైతె చెట్టుకింద నడ్పవట్టిరి. ఓసారి ఊర్కొచ్చినోల్లు, కిరాయిస్తం, గుడిసె మాట్లాడన్నరు. పంతులు గుడిసెమాట్లాడ్కొని బడివెడ్తె కిరాయ ఇగయియ్యరు! అగయియ్యరు సూస్కోసిగుడ్సోడు పన్లగజేసుపట్టె! రాత్రి పస్లు, పగలు పిల్లలు! అట్లా కొన్నాల్లు నడ్చె! పంతులయ్య పెండగూడ దీయించి బడినడ్పుతుండె ఎట్లా యెనోయేమో, అక్కన్నించి, ఈ గుడిల కొన్నాల్లు నడ్పుతున్రి సినసిన్నగా మాలమాదిగల పిల్లలు బడికిరావట్టిరి! మాన చేండ్లకు ఎంమన్ను కొచ్చిందో, ఈ మెట్లకాడ నడ్పిస్తున్రు.

కూసోన్రి పంతులూ! ఎంతసేపు నిలవడ్తరు? కుర్చిగూడ లేకుండ జేసిన్రు నిరుడెండకాలం పటేలింట్ల పండుగైతె బడికుర్చి తెప్పించిన్రు. ఇంగ అన్నేవు టొచ్చు. వాల్లింటికి వచ్చెటోల్లు, పొయ్యెటోల్లు! ఇంగ ఇస్తారు? ఈ రాయిమీద రాయి ఏసుకున్నదే కుర్చి.

ఇప్పుడు పిల్లలు రోజ్కు ముప్పై నలైపై మందొస్తున్నట్టుంది. ఆ మూన్నాల్లేడ్లకింద ఇంతమట్కున్న రాకున్రి బదారేండ్ల కింద నేమో పంతులొచ్చినా, రాకుండ జేసిన్రంట పంతులూ!

ఎందుకో ఉద్గహూ!

వసులగాయ, పెండదియ్య, నక్కలెయ్య, పెద్దపాక సిన్న నక్క పోరలు కర్వాయిన్రు ఇట్ల జూసి, ఇట్లజూసి ఇంగ ఇట్లైతే గానని, తమ పానాక్కి ఆరామ్ లేదని, పెద్దిటోల్లు నదుర్కొని, పంతుల్ను లోపటింట్ల నిల్చి బడి సెప్పొద్దన్నరు. గప్పట్నుంచి బడి బజ్జుకున్నది.

ఇంతకుముందు బడి జెప్పినాయన కొంచెం గట్టిపిండంలే పంతులూ! పిల్లలకు పునాది బాగయేసిండు. ఇమ్మాయ్ ఇక్కాయ్ అంతా ముప్పైమంది పిల్లల్దాక వొస్తుండ్రి. ఇంగ గప్పట్నుంచి ఇప్పటిదాక

అక్లే పట్టుకొస్తుందది పంతులూ! మేమంత ఎల్లిగా! మల్లిగా! పుల్లిగా అనే పిల్సకుంటం. మీరేమో ఎల్లయ్యా, మల్లయ్యా, పుల్లయ్యాని పిల్సరంట. ఆటలు పాటలు నేర్పతరంట! మా సాయిలుగాడికి ఇంట్ల కాలేపిల్వదు. ఎప్పుడు బడే అంటదు.

ఎన్కట్కి కృష్ణయ్య కుచేలయ్య ఒక్కాకుల సదివిండ్రంట! ఒకరు రాజయ్యిండ్రు. ఒకరేమో బిచ్చమెత్తుకున్నరు! గట్లాటి సదవు మా పిల్లలకు జెప్పకు పంతులూ! రాజు రాజే బంటు బంటేఅంట! ఈ ఓట్లెందుకు? ఇయ్యాల్రేపు సదువుకున్న దుడ్డెలు పనిపాటల్లేక నౌకిరీ వన్ను జేస్తుండ్రు. నౌకర్లేమో దొర్కవు! ఇంటికాడ పనిచేత గాదు! వాకు తెల్వకడ్తుత ఏదైన పనినేర్పె సదువుజెప్తె బాగుంటది పంతులూ! కులాలువోవాలె, కులాలువోవాలని కాకిగోల పెడ్తరుగాని, మాపూరి పెద్దింటోల్లెవర్నన్న పిలిస్తె సాగలోడా! మంగలోడా! కుమ్మరోడా! అనే పిలుస్తరు. ఎన్నడు వోతది పంతులూ! ఇది? మీరన్న జర జెప్పుండ్రి పూర్ల! భయమైతదా పంతులూ! సెప్పనీకె? భయమెందుకు పంతులూ! ఉన్నదున్నట్లు సెప్పనీకె! పంతులు సెప్తె ఊర్లల్లత ప్పకయింటరు. మద్దతిస్తరు కాలం మారిందని మీరే గద పంతులూ! సెప్పింది. దేశంల మంచిపెద్ద యేం జర్గుతుందో సెప్పు పంతులూ! ఎన్కట్నించి యిట్లేవుండం! మా బత్కు లేమన్న మార్తయేమో సెప్పుండ్రి! మార్గం సూపుండ్రి! ఇంగవస్త పంతులూ! తెల్పి తెల్వక మాట్లాడ్తి: ఏమనొక్కుండ్రి పిల్లలకు బత్కునేర్పి వస్తే మాకు బత్కునేర్పుండ్రి! శానసేపు నిలబడ్తి పంతులూ! సెల్కకోయి పొద్దుగూకంగొస్త! దండం పంతులూ!

★

ఫోన్ నెం: 223

శ్రీ వెంకటేశ్వరా క్లాత్ ఎంపోరియం

హోల్ సేల్ అండ్ రిటైల్

హెడ్ ఆఫీసు: ముస్లింవీధి, అమలాపురం

బ్రాంచి: సంతమార్కెట్ వద్ద, అంబాజీపేట

ప్రొప్రయిటర్:

గమిడి పాండురంగారావు

మావద్ద అన్నిరకముల బట్టలు

సరసమైన ధరలకు లభించును.

# ప్రశ్నోత్తరాలు

**శ్రీ ఎ. బాబూరావు, అనకాపల్లి, విశాఖ**

ప్రశ్న: ఎలిమెంటరీస్కూళ్ళలో పనిచేయుచున్న కండెక్టర్లకు కేజువల్ లీవుగాని, ఇతర శలవులు గాని వున్నవా?

జవాబు: క్యాజువల్ లీవు కొన్ని జిల్లాలలో అమలు జరుగుతున్నది. అందరు కండెక్టర్లకు వర్తింపజేయాలని ప్రభుత్వాన్ని కోరాము, అంగీకరించారు.

**జె. సుబ్బరాజు, హుస్సేన్‌పురం, కర్నూలు**

ప్రశ్న: ఒక ప్రాథమికోన్నత పాఠశాలలో పనిచేయుచున్న ఇద్దరు బి.ఇడి టీచర్లలో ఒక జూనియర్ టీచర్ హెడ్మాష్టర్ అక్కౌంటెస్ట్ ప్యాసై యున్నారు. మరొక సీనియరు టీచరు ప్యాసు కాలేదు వీరిద్దరిలో సదరు స్కూలు హెడ్మాష్టరుగా పనిచేయుటకు ఎవరు అర్హులు?

జవాబు: ప్రాథమికోన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులుగా పని చేయుటకు అకౌంటెస్ట్ కావాలనే నియమం లేదు

**యస్. సత్యనారాయణరావు, పెసర్లంక, గుంటూరు**

ప్రశ్న: కమ్యూటరీ లీవునకు ఉపాధ్యాయులు అర్హులా? దాని నిబంధనలు ఏమిటి?

జవాబు: అర్హులే. పర్మనెంటు ఉద్యోగులు యం సి తో మాత్రమే కమ్యూటెడ్ లీవు పెట్టుకొనవచ్చు సర్వీసు మొత్తంలో 240 రోజులు మాత్రమే వాడు కొనవచ్చు. అర్హతవున్న శలవులో సగం మాత్రమే కమ్యూట్ చేసుకోవాలి. తిరిగి ఉద్యోగి జాయినవు తానని నమ్మకము ఉంటేనే యీ శలవు యిస్తారు. వాడుకున్న శలవుకు రెట్టింపు ఖర్చు వ్రాసి పూర్తిజీతం యిస్తారు.

**కె. శేషయ్య, బూడిదంపాడు, ఖమ్మం**

ప్రశ్న: జి ఓ.యం.యస్ నెం. 943 తేదీ 27-9-76 ప్రకారం కుటుంబనియంత్రణ ఆపరేషన్లు చేయించుకున్న వారికి ఇచ్చిన అదనపు యింక్రిమెంట్లు పేతో కలుపుతారా? పే రివిజన్‌లో ఏమి చేస్తారు? వివరించండి.

జవాబు: కుటుంబ నియంత్రణ ఆపరేషన్ చేయించుకున్న వారికియిచ్చిన అదనపు యింక్రిమెంట్లు, పేలో కలుపవు మేగ్జిమంకు చేరినా ఇది యిస్తారు (ప్రమోషను వచ్చినా) పే రివిజన్ జరిగినా, ఆ యింక్రిమెంట్లు అదనముగానే వుంటాయి.

G. O M. S. No. 1074 dated 16-11-77, 4వ పేరాలో "The increments sanctioned in para 1 above will not have any effect on one's normal increment as they are a sort of incentive (II) In case where the employee has reached the maximum of the scale he/she will be given the increment or increments over and above the maximum and it will be treated as personal pay to be reckoned as basic pay for purposes of pensin etc.

## చర్చా వేదిక

# బదిలీల కోడ్

ఈనాడు బదిలీలు ఉపాధ్యాయులను వేధించే సాధనాలుగా తయారయ్యాయి. ఇవి పంచాయితీ రాజ్యంలో మరింత విచ్చలవిడిగా జరుగుచున్నాయి. వున్నరూల్సును పాటించుటలేదు సరిగదా వాటికి వ్యతిరేకంగా జరుగుతున్నాయి. విద్యా ప్రయోజనాలను దృష్టిలో వుంచుకొనకుండా, స్థానిక నాయకుల ఆగ్రహ అనుగ్రహాలపై ఆధారపడి యీ బదిలీలు జరుగుచున్నాయి. అందుచేత ఉపాధ్యాయులు తమ వ్యక్తిత్వాన్ని కోల్పోయి, స్థానిక నాయకుల అడుగులకు మడుగులొత్తుతూ, వారి దయా దాక్షిణ్యాలపై ఆధారపడవలసి వస్తున్నది. చంచల స్వభావంగల్గిన స్థానిక నాయకులపై ఆధారపడటంవలన ఉపాధ్యాయులకు అసలు రక్షణలేకుండా పోయింది. దీనిని ఆధారం చేసుకొని లంచగొండి ఉద్యోగులు యధేచ్ఛగా రాజ్యమేలుతున్నారు. ఉపాధ్యాయులు విత్యం దోపిడీకి, బెదిరింపులకు గురౌతున్నారు.

ఇందువల్ల అనేక అనర్థాలు కల్గుతున్నాయి. విద్యా విధానం దెబ్బతిని పోతున్నది. ఉపాధ్యాయులకు రక్షణ లేకుండా పోతున్నది. ప్రాపకం వున్నవారు సంవత్సరాల తరబడి తమకు నచ్చిన మంచి ప్రాంతాలలో వుంటూవుంటే, అదిలేనివారు మారుమూల ప్రాంతాలలో ఏండ్లు పూడ్చు వుండిపోవలసి వస్తున్నది. ఫలితంగా విత్య అశాంతితో తమ విధ్యుక్త ధర్మం నెరవేర్చలేని దౌర్భల్యస్థితికి గురి కావల్సి వస్తున్నది.

ఈ అనారోగ్యకర వాతావరణాన్ని రూపుమాపి, బదిలీలు ఉపాధ్యాయుల చేతిలోవున్దే సాధనంగా ప్రతివారు కొంతకాలం తరువాత అన్ని ప్రాంతాలకు బదిలీ అయ్యే విధంగా, మొత్తం ఉపాధ్యాయుల ప్రయోజనాలు సంరక్షించబడేలా విద్యారంగ అభివృద్ధికి ఉపయోగపడేలా "బదిలీల కోడు" రూపొందించాలని యు.టి.ఎఫ్. కోరుతున్నది.

చలో హైదరాబాద్ ప్రదర్శకుల నుద్దేశించి విద్యామంత్రి అటువంటి బదిలీ కోడ్ రూపొందించగలమని, మన సూచనలుకూడా యివ్వమని కోరేరు. అందుకై యీ క్రింద మనం రూపొందించిన బదిలీల కోడ్ మీముందువుంచి చర్చావేదికగా చేస్తున్నాము దానిపై మీ అభిప్రాయాలు తెలుపుతూ చర్చలో పాల్గొనండి. చివరగా మీ అభిప్రాయాలను బట్టి బదిలీల కోడ్ రూపొందించి ప్రభుత్వానికి సమర్పించడం జరుగుతుంది.

## బదిలీల కోడ్‌లోని అంశాలు

1. అన్ని గ్రామాలు, అచ్చట లభ్యమగు రోడ్డు, నీరు, కరెంటు, వైద్యం, ఉన్నతవిద్య మొదలగు సౌకర్యాలనుబట్టి ఎ.బి.సి తరగతులుగా విభజించాలి.

ఎ) పైన పేర్కొన్న అన్ని సౌకర్యాలు గల గ్రామాలకు ఎ తరగతిగా నిర్ణయించాలి.

బి) పైవాటిలో ఏ రెండు సౌకర్యాలువున్నా వాటిని బి తరగతిగా నిర్ణయించాలి.

సి) పై వాటిలో ఒక సౌకర్యం వున్న గ్రామాలను సి తరగతిగా నిర్ణయించాలి.

2. ఉపాధ్యాయులు 5 సం॥రాలు మించి ఏ ప్రాంతంలో వుండరాదు 3 సం॥లు లోపులో వారిని బదిలీ చేయరాదు

3. ఉపాధ్యాయులు, ఎ. తరగతిలో 5 సం॥లు వున్నవారిని బి. తరగతికి; బి. తరగతిలో 4 సం॥లు వున్నవారిని సి తరగతికి; సి. తరగతిలో 3 సం॥లు వున్నవారిని ఎ. తరగతికి రొటేషనల్ పద్ధతిపై బదిలీలు చేయాలి.

4. మారుమూల ప్రాంతాలలో, పనిష్మెంటు ఏరియాలలో పనిచేయు ఉపాధ్యాయులను ఒక సం॥రం మించి వుంచరాదు. ఆ తరువాత కోరుకున్న ప్రాంతాలకు బదిలీలు చేయాలి. ఆ ప్రాంతాలలో సం॥రం మించి పని చేయుటకు ఇష్టపడిన వారికి, అదనపు యింక్రిమెంట్లు, ఇంటివసతి, బి. సి. అలవెన్సు లాంటివి కల్పించాలి.

5. అన్ని బాలికల పాఠశాలలో స్త్రీ ఉపాధ్యాయినులనే నియమించాలి. వారు లభ్యముకాని పరిస్థితులలో 50 సం॥ల వయసు మించిన పురుష ఉపాధ్యాయులను నియమించవచ్చు.

6. అవివాహితలను, వితంతువులను అంగవైకల్యం గల వారిని, రిటయిరుమెంటుకు రెండు సం॥రం దగ్గరలో గల వారిని, వారుకోరుకున్న ప్రాంతాలకు బదిలీ చేయాలి. వారియిష్టంలేకుండా బదిలీలు జరుగరాదు

7. భార్యాభర్తలైన ఉపాధ్యాయులను ఒకే ప్రాంతములో నియమించాలి.

8. పరస్పర బదిలీలు ప్రభుత్వ మెమొ నెం. 2280 తేదీ 1-8-78 ప్రకారం అనుమతించాలి.

9. భార్య ఒక మేనేజిమెంటులోను, భర్త మరొక మేనేజిమెంటులోను పనిచేయుచున్న వారిని సాధ్యమైనంత దగ్గరలో నియమించాలి. ఒకే మేనేజిమెంటుకు మారుటకు అవకాశం కల్పించాలి.

10. షెడ్యూల్డు కులముల, షెడ్యూల్డు తరగతుల, ఉపాధ్యాయులకు, ఇంటివసతి సౌకర్యములు దృష్టిలో పెట్టుకొని, వారి కోర్కె మేరకు బదిలీలు జరగాలి.

11. విద్యాభివృద్ధిని దృష్టిలో పెట్టుకొని, ఖాళీపోస్టులను, శలవు పోస్టులను వెంటనే నింపాలి.

12 సెక్షన్ రిపోర్టులు జులై నెలాఖరులోగా రప్పించి, ఆమోదముపొంది ఉపాధ్యాయులను నియమించాలి.

13 ఉపాధ్యాయుల్ని ఒక ప్రాంతాన్నుండి మరొక ప్రాంతానికి బదిలీ జరిపినా, వారి సీనియారిటీలో నష్టము కలుగరాదు.

14 రెండు సైన్సు పోస్టులలో తప్పనిసరిగా ఒకటి ఫిజికల్ సైన్సు పోస్టువుండాలి.

15 కాన్పు శలవు అనంతరము ఉపాధ్యాయినులను, వారి పూర్వపుస్థానముందే నియమించాలి. చంటిబిడ్డతల్లిని రిక్వెస్టులేనిదే బదిలీ చేయరాదు.

16. అడ్మినిస్ట్రేటివ్ గ్రౌండుపై జరుగు బదిలీల సందర్భంలో కారణాన్ని స్పష్టంగా పేర్కొనాలి.

17. అన్ని బదిలీలు విద్యా సం॥రం ప్రారంభంలో జూన్ నెలాఖరులోగా జరగాలి.



114. శ్రీ కె. దుర్గాప్రసాదరావు
వేంద్రఅగ్రహారం, ప. గో. జిల్లా



130. ఐ. ఎస్తేరు
తోలేరు, ప.గో. జిల్లా



133. శ్రీ యన్. భానుమూర్తి
రాయకుదురు, ప. గో. జిల్లా



146. శ్రీ కె. రామమోహనరావు
కొత్తపాలెం, ప. గో. జిల్లా



282. శ్రీ సి. దక్షిణామూర్తి
రంగాపూర్, మ. నగర్ జిల్లా



294. శ్రీ ఎ. రామకృష్ణారావు
వీరవల్లిపాలెం, తూ. గో. జిల్లా



311. శ్రీ కె.ఎస్.ఎన్. ఆచార్యులు
కోనాల, ప. గో. జిల్లా



318 శ్రీ వి.వి. యన్. మూర్తి
వీరవల్లిపాలెం, ప. గో. జిల్లా



321. శ్రీ జి మోహన్
అడ్డాలపాలెం, తూ. గో. జిల్లా



322. శ్రీ జి. ప్రసాదరావు
పేరాల, ప్రకాశంజిల్లా



323. శ్రీ పి. జంగారెడ్డి
ఉప్పరివాడ, మ. నగర్ జిల్లా



324. శ్రీ జి.యన్. మూర్తి పెనుగొండ
ప. గో. జిల్లా(చిరంజీవులశుభాకాంక్షలతో)



325. కె. రాజ్యలక్ష్మికాకినాడ,
(కె. వి. శర్మ జ్ఞాపకార్థం)



331. శ్రీ బి. మాధవరావు
గమళ్ళపెంట, ప. గో. జిల్లా



332. శ్రీ డి. సుబ్బారావు
రావులపాలెం, తూ. గో. జిల్లా



333. శ్రీ కె. గాబ్రియల్
పిఠాపురం, తూ. గో. జిల్లా

# జీవిత చందా దార్లు



336. జి. సుగుణమ్మ
పెంటపాడు, నెల్లూరుజిల్లా



337. శ్రీ యస్.యల్.పి. రామమూర్తి
కాకినాడ, తూ. గో. జిల్లా



338. శ్రీ యి. వెంకట్రావు
పాలకొల్లు, వ. గో. జిల్లా



343 శ్రీ అర్. సిహెచ్. అగ్రవాల్
పల్లిపాడు, నెల్లూరుజిల్లా



349. శ్రీ సి. హెచ్.రామచంద్రరావు
పాలకొల్లు, వ. గో. జిల్లా



354. శ్రీ యం.వి. సుబ్బారావు
ఉప్పుటూరు, ప్రకాశంజిల్లా,



355. శ్రీ పి. సంజీవరావు
దగ్గుబాడు, ప్రకాశంజిల్లా,



356. శ్రీ యం.యస్.యస్.కుమార్
పెనుగొండ, వ. గో. జిల్లా



357. శ్రీ సి.వి డి. రామారావు
పేకేరు, వ. గో. జిల్లా



358 శ్రీ బి వెంకటేష్
నిజామాబాద్

326. శ్రీ ఎ. రామకృష్ణరాజు, అమలాపురం, తూ గో జిల్లా
327. శ్రీ పి. సత్యనారాయణ, ప్రొద్దుటూరు, ఖమ్మంజిల్లా
328. శ్రీ వై. యస్ యన్. ష్టరియప్స, మొగల్తూరు, వ గో జిల్లా
334. శ్రీ యన్. గోపాలరావు, తెల్లపాడు, ఖమ్మంజిల్లా
336. శ్రీ యస్. అర్. కడలి, పేంద్ర వ గో జిల్లా
339. శ్రీ సి. హెచ్. సుభాష్‌చంద్రబోసు, ఉంగుటూరు, వ గో జిల్లా
340. శ్రీ వి. నాగేశ్వరరావు, జన్నారం, ఖమ్మంజిల్లా
341. శ్రీ జె. రామిరెడ్డి, అకుపాముల, నల్గొండజిల్లా
342. శ్రీ సి. జానయ్య, నక్రెకల్‌సమితి, నల్గొండజిల్లా
344. శ్రీ అర్. భాస్కరరెడ్డి, పొలిచర్ల వారిపాలెం, నెల్లూరుజిల్లా
345. శ్రీ జె. సత్యనారాయణ, తొణుకుమాల, నెల్లూరుజిల్లా
346. శ్రీ డి. రామకృష్ణారావు, పితానివారిపాలెం తూ గో జిల్లా
347. శ్రీ జె. నర్సింహమూర్తి, ఉండూరు, తూ గో జిల్లా
348. శ్రీ వి.వి. రమణమూర్తి, పులుగుర్త, తూ గో జిల్లా
349. శ్రీ సి. హెచ్. రామచంద్రరావు, పాలకొల్లు, వ గో జిల్లా
350. శ్రీ టి. సూరపరాజు, కంతేటివారిపాడు, తూ గో జిల్లా
351. శ్రీ డి. జనార్దనరావు, విశ్వేశ్వరాయపురం, తూ గో జిల్లా
352. శ్రీమతి వి. గాయత్రి, పిఠాపురం, తూ గో జిల్లా
353. లైబ్రరీ, హుజూర్‌నగర్, నల్గొండజిల్లా
359. శ్రీ పి.డి. ప్రసాదరావు, ఉప్పరగూడెం, వ గో జిల్లా
360. శ్రీ పి. ప్రకాశరావు, మాధవరం, వ గో జిల్లా
361. శ్రీ జి. విశ్వనాథం, నకిరేకల్, నల్గొండజిల్లా
362. శ్రీ యు.వి. నరసింహరాజు, పొన్నమండ, తూ గో జిల్లా

# మనము మన ఆరోగ్యము



## గుండె జబ్బులు

డా॥ యం. రామారావు, ప్రజా వైద్యశాల, విజయవాడ-2

మానవ శరీరంలోని ముఖ్యమైన అవయవాలలో గుండె ఒకటి. గుండెజబ్బుల గురించి తెలుసుకోటానికి ముందు అది పని చేసే విధానం తెలుసుకుందాం.

మన శరీరంలోని ప్రతి జీవకణానికి కావాల్సిన ఆహారాన్ని, ఆక్సిజన్‌ని అందించేది రక్తం. పరిశుద్ధ రక్తాన్ని ప్రతి జీవకణానికి పంపించే భారం గుండెది. గుండె కాసేపు పని నిర్వహించకపోతే శరీరంలోని అనేక జీవకణాలు మరణిస్తాయి. ఆ పని ముందుగా మెదడులో జరుగుతుంది. మెదడులోని జీవకణాలు తమపని ఆపివేస్తే శరీరంలోని మిగిలిన జీవకణాలు గూడా క్రమంగా నిర్జీవమవుతాయి.

అందువల్ల గుండె నిరంతరంగా పని చేయటం అవసరం. అందుకనుగుణంగానే గుండె నిర్మాణం వుంది. అంతేగాదు, శరీరం ఎక్కువ శ్రమపడ్డప్పుడు ఎక్కువరక్తం అవసరమవుతుంది. గుండె వేగంగా కొట్టుకోవటం ద్వారా ఆ పని చేస్తుంది. గుండె వేగాన్ని పెంచటంగాని, తగ్గించటంగాని మన ఇష్టాయిష్టాలపై ఆధారపడదు. శరీరంలోని అవసరాన్నిబట్టి గుండెపనిని AUTONAMIC నరాలు కంట్రోలు చేస్తాయి.

శరీరమంతటినుండి రక్తం కుడి కర్ణికలోకి వస్తుంది. దాని నుండి కుడి జఠరికలోకి, అందుండి ఊపిరితిత్తులలోకి పంపబడుతుంది. అక్కడ బొగ్గుపులుసు వాయువును విసర్జించి, ఆక్సిజన్‌ను తీసుకుంటుంది. ఊపిరితిత్తులనుండి ఎడమ కర్ణికలోకి, అందుండి ఎడమ జఠరికలోకి ప్రవేశిస్తుంది. అది శరీరమంతటికి ఆ రక్తాన్ని పంపు జేస్తుంది. ఇందులో కొంత రక్తం మూత్ర పిండాలకు వెళ్తుంది. అక్కడ రక్తంలోని కొన్ని మలినపదార్ధాలు వడపోయబడి మూత్రం ద్వారా విసర్జింపబడతాయి.

కర్ణికలకు జఠరికలకు మధ్య-జఠరికలకు రక్తనాళాలకుమధ్య కవాటాలుంటాయి. గుండె సంకోచ వ్యాకోచాలకు లోనయినప్పుడు రక్తం వెనక్కు ప్రవేశించకుండా ఇవి నివారిస్తాయి. ఈ కవాటాలలోని లోపాలు గుండె సరిగా పనిచేయకపోవటానికి, జబ్బు పడటానికి కారణమౌతాయి.

**గుండెజబ్బు లక్షణాలు :** అయాసం లేకుండా గుండె జబ్బు ఉండవచ్చుగాని, తీవ్రమైన గుండె జబ్బున్న వారందరికీ అయాసముంటుంది. గుండె తనపనిని పూర్తిగా నిర్వహించలేనప్పుడు ఊపిరితిత్తులలో నిమ్ము చేరటం వలన అయాసం వస్తుంది. పండు కొన్నప్పటికంటె, కూర్చున్నప్పుడు ఆయాసంతక్కువగా ఉంటుంది.

గుండె జబ్బులో పనిచేస్తే ఆయాసం వస్తుంది. విశ్రాంతి ఆయాసాన్ని తగ్గిస్తుంది. ఉబ్బసం, నిమోనియాలాంటి ఊపిరితిత్తుల జబ్బుల్లో కూడా ఆయాసం వస్తుంది. గాలిగొట్టాలకు అడ్డు ఏర్పడినపుడు "ఇయోసినోఫీలియా" రక్తహీనతలవల్ల కూడా అయాసం రావచ్చు.

**వాపు :** చర్మం క్రిందనున్న కణజాలంలోకి నీరు హెచ్చుగా చేరటంవల్ల వాపు వస్తుంది. గుండె తగిన మోతాదులో రక్తాన్ని పంపు చేయలేనపుడు, మూత్రపిండాలు సరిగా పనిచేయక పోవటం వలన వాపు వస్తుంది. ఈ వాపు శరీరమంతా వచ్చినా భూమికి దగ్గరగా ఉన్న భాగాల్లో వాపు హెచ్చుగా కన్పిస్తుంది. నిలబడి ఉన్నపుడు కాళ్ళలోను, పడుకొని ఉన్నప్పుడు చట్టిబద్ద దగ్గర ఎక్కువగా కనిపిస్తుంది. వాపులు వచ్చే సమయానికి అయాసం, గుండె పెరగటం కూడా జరగవచ్చు.

మూత్రపిండాల జబ్బుల్లో కూడా వాపు రావచ్చు. ఈ వాపు ముందుగా ముఖంలో కనిపిస్తుంది. ఉదయం హెచ్చుగా కనిపిస్తుంది. గుండె జబ్బుల్లో సాయంత్రం కాళ్ళవాపు హెచ్చుతుంది.

కాలేయం దెబ్బతిన్నప్పుడు కూడా శరీరానికి వాపు వస్తుంది. ఈ వాపు పొట్టలో ముందుగా కన్పిస్తుంది. హెచ్చుగా కన్పిస్తుంది.

రక్తహీనత ఉన్నపుడు, థైరాయిడ్ గ్రంథి సరిగా పనిచేయనపుడు కూడా శరీరానికి వాపు వస్తుంది.

**ఉబ్బుకామెర్లు :** శరీరమంతా వాపువచ్చినపుడు దానిని ఉబ్బుకామెర్లని పిలవటం, పత్యంపేరుతో మజ్జిగన్నం మినహా ఏమీ పెట్టకపోవటం సామాన్యమైపోయింది. ఇది తప్పుపద్ధతేగాక చాలా ప్రమాదకరమైనది కూడా. పైన పేర్కొన్నట్టు అనేక జబ్బుల్లో శరీరమంతా వాపురావచ్చు వాపు యేజబ్బువల్ల వచ్చిందో ముందుగా నిర్ధారించాలి. ఉబ్బు కామెర్లని పేరు పెట్టటంవల్ల, రోగ నిర్ణయానికి ప్రయత్నం జరగదు. కాబట్టి సరయిన చికిత్స జరగదు.

పైన పేర్కొన్న కొన్ని జబ్బుల్లో పుష్టికరమైన ఆహారం, ముఖ్యంగా మాంసకృత్తులు హెచ్చు మోతాదులో ఇవ్వటం అవసరం మరి దాని స్థానంలో మజ్జిగన్నంతో సరిపుచ్చి మామూలు అహారం కూడా యివ్వకపోతే ఏమవుతుంది? వ్యాధి మరింత ప్రకోపిస్తుంది.

లివర్‌సిర్‌హోసిస్‌లో వళ్ళంతా వాపువస్తుంది. కామెర్లుకూడా వస్తాయి. అవ్యాధిని ఉబ్బు కామెర్లన్నా ఫరవాలేదు ఇందులోకూడా మొదటి దశలో మాంసకృత్తులు హెచ్చుగా వాడవలసి వస్తుంది. ప్రతివాపును ఉబ్బు కామెర్లని పిలవటం, పత్యం చేయమనటం, ప్రమాదకరం. మొదటివ్యాధి నిర్ధారణకు ప్రయత్నం జరగాలి. అది జరిగిన తర్వాత సరయిన చికిత్స సాధ్యమౌతుంది.

( సశేషం )

---

## పరీక్ష ఫీజులు

1978 డిశంబరు నెలలో జరుగు సీనియర్ హిందీపండిట్స్ ట్రయినింగు పరీక్ష వివరములు నెల్లూరు, వరంగల్, హైద్రాబాద్.

పూర్తి సబ్జక్టులకు రూ 30/- మూడు సబ్జక్టులవరకు 15/- ప్రాక్టికల్స్ రూ 10/- ఫైను లేకుండా 18-11-78, ఫైను రూ 3/-తో 25-11-78, అప్లికేషనులు 26-11-78కి చేర్చాలి.

1979 జనవరి 29, 30 తేదీలలో జరుగు తెలుగు, ఉర్దూ పండిట్స్ ట్రయినింగు పరీక్షల వివరములు: రాజమండ్రి, కర్నూలు ప్రొద్దుటూరు, వరంగల్, హైద్రాబాద్.

పరీక్ష ఫీజు రు. 10-00 లు ఫైను లేకుండా 1-12-78, ఒక రూపాయి ఫైనుతో 8-12-78 కి కట్టి, అప్లికేషనులు 16-12-78 లోగా పంపించాలి. ఉర్దు పరీక్షలు హైద్రాబాదులోనే వుండును.




# సోవియట్ యూనియన్‌లో ఉన్నత విద్యాస్థాయి

యునెస్కో నిపుణుల అంచనా ప్రకారం ప్రపంచంలో ప్రతి ముగ్గురు వయోజనులలోను ఒకరికి చదవను, వ్రాయను రాదు. అంటే మొత్తంగా నిరక్షరాస్యులయిన 80 కోట్లమంది ప్రజలు యితరులతో పోల్చినప్పుడు అసమాన స్థాయిలో వుండిపోతున్నారు. వారు ఏ ఉద్యోగాలకు పనికిరారు. పుస్తకాల నుండి, వార్తాపత్రికల నుండి విలువైన సమాచారం దేన్నీ వారు గ్రహించలేరు. తమ దేశపు చట్టాలను వారు పూర్తిగా అర్థం చేసుకోవలేరు. వాస్తవానికి వ్యక్తి స్వేచ్ఛను గురించిన ప్రచారం వారి విషయంలో ఒట్టి మాటల పోగు తప్ప మరేమీ కాదు.

ప్రపంచంలోని ప్రజలందరికి విద్య నేర్పటం చాలా వ్యయ ప్రయాసలతో కూడినపని. అత్యంత సంపన్న వంతమైన పెట్టుబడిదారీ దేశం అమెరికాలో 16 ఏళ్ళకు పైబడ్డ వారిలో 2,50,00,000 మంది పూర్తిగా నిరక్షరాస్యులుగా వున్నారు. ఈనాటి ప్రపంచ నాగరికతయొక్క శాస్త్రీయ సాంకేతిక అభివృద్ధి స్థాయినిబట్టి, ప్రజాస్వామ్య అభివృద్ధి స్థాయినిబట్టి నిరక్షరాస్యతా నిర్మూలన నేటి మన తక్షణ సమస్య.

అందువల్లనే సార్వజనీన అక్షరాస్యతను సాధించుటకు వర్ధమాన దేశాలు తీసుకుంటున్న గట్టిచర్యలు ఎంతో హర్షణీయమైనవి.

రెండు దశాబ్దాల కాలంలోనే నిరక్షరాస్యతను నిర్మూలించి, సార్వజనీన నిర్బంధ సెకండరీ విద్యను ప్రవేశపెట్టగల స్థాయికి చేరుకున్న సోవియట్ యూనియన్ చారిత్రక అనుభవము యీ దేశాలకు ఎంతో అమూల్యము, అసక్తి దాయకమైనదిగా వుంటుంది.

1917 అక్టోబరు సోషలిస్టు మహావిప్లవానికి ముందు రష్యా జనాభాలో 9 నుండి 49 సంవత్సరాల మధ్య వయస్సుగల వారిలో 72 శాతం నిరక్షరాస్యులు. నిపుణుల దృష్టిలో ఆనాటి రష్యాలో అమలునందున్న విద్యా విధానాన్ననుసరించి పురుషులలో సార్వజనీన అక్షరాస్యత సాధించుటకు 108 సంవత్సరాలు, అదే స్త్రీలలో సాధించుటకు 280 సంవత్సరాలు పడుతుందని అంచనా వేయబడింది.

తరుణ సోవియట్ రిపబ్లిక్ విప్లవ ప్రతిఘాతానికి, విదేశీ జోక్యానికి వ్యతిరేకంగా ఎంతో కఠినమైన పోరాటం జరుపుతూ, ఎనలేని కష్టాల నెదుర్కొంటూ కూడా, నిరక్షరాస్యతా నిర్మూలనపై ఒక ప్రత్యేక చట్టాన్ని ఆమోదించింది. 1939 నాటికి సోవియట్ యూనియనులో అక్షరాస్యత 87.4 శాతాన్ని చేరుకొంది.

ఆ సంవత్సరాలలో ప్రతి తరుణ వయస్కుడు పూర్తి సెకండరీ విద్యను పొందాలని పట్టుబట్టడం, నేలవిడిచి సాము చేయడమే అవుతుంది. కాని సోవియట్ ప్రభుత్వం కొత్త పాఠశాలల నిర్మాణానికి అత్యధిక ప్రాధాన్యత నిచ్చింది. తత్ఫలితంగా 1918-1928 మధ్యకాలంలో 7 38 000 మంది సెకండరీ విద్యను పొందగా, 1938-1940 సంవత్సరాల మధ్యకాలంలో 14,05 000 మంది పూర్తి సాధారణ విద్యా పాఠశాలల నుండి ఉత్తీర్ణులయ్యారు. ప్రస్తుతం 40 మిలియన్లమంది ప్రతి సంవత్సరం సెకండరీ పాఠశాలల నుండి పట్టాలు పుచ్చుకుంటూ వున్నారు.

1936 నాటికే సోవియట్ రాజ్యం తనరాజ్యాంగంలో సార్వజనీన సప్తవర్ష విద్యా విధానాన్ని చట్టబద్ధం చేసింది. అటుతర్వాత కొంత కాలానికి సోవియట్ యూనియన్ అష్టవర్ష నిర్బంధ విద్యా విధానాన్ని ప్రవేశ పెట్టింది. 1977 అక్టోబరులో ఆమోదించబడిన నూతన సోవియట్ రాజ్యాంగం తరుణ వయస్కులందరికీ దశవర్ష సెకండరీ విద్యా విధానాన్ని గ్యారంటీ చేసింది.

నూతన సోవియట్ రాజ్యాంగంలోని 45 వ ఆర్టికల్, సోవియట్ పౌరులందరికీగల విద్యాహక్కుకు హామీయిచ్చింది. అన్నిస్థాయిలలోను ఉచిత విద్యావసతుల కల్పన, యువకులందరికీ సార్వజనీన నిర్బంధ సెకండరీ విద్య ప్రజా జీవనం, ఉత్పత్తి రంగాలలో అనుబంధించబడిన వృత్తిపరంగా ప్రత్యేక నైపుణ్యంగల సెకండరీ ఉన్నతవిద్య విస్తృతం చేయడం ద్వారా విద్యా హక్కుకు పుష్టినిచ్చింది.

సార్వజనీన సంపూర్ణ సెకండరీ విద్యా విధానాన్ని ప్రవేశ పెట్టడంద్వారా సోవియట్ రాజ్యం స్వతంత్ర వృత్తులు చేపట్టడానికి సంసిద్ధులయిన యువకులందరినీ సమాన పాయాలో నిలబెట్టింది. తమ నచ్చిన పనిని లేక వృత్తిని చేపట్టడానికి వాస్తవిక అవకాశాలను కల్పించింది. వారి వ్యక్తిత్వం సృజనాత్మకంగా అభివృద్ధి చెందుటకు అవకాశం కల్పించింది. సోవియట్ యూనియన్‌లో ప్రత్యేకసెకండరీ ఉన్నత విద్య గణనీయంగా పురోగమించింది. విప్లవానికి ముందు రష్యాలో ఒక లక్షమందికి పైచిలుకు విద్యార్థులతో 12 యూనివర్సిటీలు, 100 కంటే తక్కువగా కాలేజీలు వుండేవి. ప్రస్తుతం సోవియట్ యూనియన్‌లో 50,00,000 విద్యార్థులతో 850 యూనివర్సిటీలు, కాలేజీలు పనిచేస్తున్నాయి. మరో 4 60,000 మంది యువతీ యువకులు ప్రత్యేక సెకండరీ సాంకేతిక పాఠశాలలకు హాజరవుతున్నారు.

సోవియట్ ప్రభుత్వం యీ ఏడాది విద్యాభివృద్ధికై 21.400 మిలియన్ల రూబుళ్ల ఖర్చుపెడుతూ వున్నది. ఇది గత ఏడాదికంటే 1500 మిలియన్ల రూబుళ్ల ఎక్కువ. అంతేగాక, సోవియట్ రక్షణ వ్యయానికంటే 4,200 మిలియన్ల రూబుళ్ల ఎక్కువ. సామాజిక న్యాయాన్ని చేకూర్చే పరిపూర్ణ ప్రజా విద్యా విధానాన్ని, దృఢపర్చడమేగాక, సోవియట్ యూనియన్ యితర దేశాలకు, ముఖ్యంగా వర్ధమాన దేశాలకు ఉన్నతవిద్యా ప్రవీణులను తయారు చేసుకోవడంలో సైతం తోడ్పడుతూ వుంది. 1922 నుండి 120,000 మంది విదేశీ విద్యార్థులు సోవియట్ విద్యా సంస్థలలో చదివి పట్టాలు పొందారు. ఈ సంఖ్య యింకా పెరుగుతూనే వుంది. ప్రస్తుతం 50,000 మందికి పైగా విదేశీ విద్యార్థులు సోవియట్ ప్రత్యేక సెకండరీ, ఉన్నత విద్యాసంస్థలలో చదువుతున్నారు.

★

# ఉద్యోగుల సంక్షేమానికి

## పశ్చిమ బెంగాల్ వామపక్ష ప్రభుత్వం తీసుకొన్న చర్యలు

పశ్చిమ బెంగాల్లో వామపక్ష సంఘటన మంత్రివర్గం అధికారం చేపట్టిన వెనువెంటనే అత్యంత ప్రాధాన్యత గలిగిన ఒక ప్రకటన చేసింది. ప్రభుత్వ పరిపాలనా నిర్వహణను సచివాలయ భవనం నుండి నిరంకుశ అధికార యంత్రాంగం ద్వారా మాత్రమే నిర్వహించటం జరుగదని వివిధ ప్రజాసంఘాల ద్వారా అది నిర్వహించ బడుతుందని ప్రభుత్వం ఆ ప్రకటనలో స్పష్టం చేసింది. దానితో నూతనాధ్యాయం ప్రారంభమైంది. పరస్పర చర్చలకు అవకాశం లేకుండా యేర్పరచిన అడ్డుగోడలు తొలగిపోయాయి. ఉద్యోగుల రాష్ట్రస్థాయి సమన్వయ సంఘం అందజేసిన మెమోరాండం ప్రాతిపదికగా ముఖ్యమంత్రి ఆ సంఘ ప్రతినిధుల యెదుట నిస్పష్టమైన ప్రకటన చేశారు. ఉద్యోగుల, వారి సంఘాల హక్కులపై దారుణంగా దాడి చేయటానికి ఉద్దేశించిన ఉత్తర్వులన్నీ తక్షణమే ఉపసంహరింప బడతాయనీ, ఉద్యోగుల న్యాయమైన కోర్కెలు తీర్చటానికి సకల ప్రయత్నాలు జరుగుతాయని ఆయన స్పష్టం చేశారు. ప్రభుత్వానికీ, ఉద్యోగులకు మధ్య సంబంధాలకు స్నేహ సహకారాలు ప్రాతిపదికగా వుంటాయని ఆయన తెలిపారు.

ఆ తర్వాత రాష్ట్ర సమన్వయ సంఘానికి ప్రభుత్వ గుర్తింపు పునరుద్ధరింపబడింది. కక్షసాధింపుకోసం చర్యలు తీసుకోబడిన కార్మికులను, నాయకులకు వారి, వారి ఉద్యోగాలలో తిరిగి నియమించారు. ఉద్యోగాలనుండి తొలగించబడిన కాలమంతటికీ పూర్తి జీత, భత్యాల బకాయిలు లెక్కగట్టి చెల్లించారు. ఉద్యోగుల హక్కులను హరించటానికి వారికిగల సౌకర్యాలను హక్కులను స్వాహా చేయటానికి ఉద్దేశించబడిన వివిధ దుర్మార్గపు సర్క్యులర్లన్నింటినీ ఒకదాని తర్వాత ఒకటిగా ఉపసంహరించారు. ఉద్యోగుల ప్రయోజనాలకు దోహదపడే అనేక క్రొత్త సర్క్యులర్లను అతి స్వల్పకాల వ్యవధిలోనే జారీచేశారు. ఇలాంటి యీ నిర్ణయాలకు ఎంతో ప్రాధాన్యతవుంది. అందరికీ వర్తించే స్వభావం కల్గిన యీ నిర్ణయాలేగాక వివిధ తరగతుల ఉద్యోగులకు ప్రయోజనకరమైన నిర్ణయాలను యింకా ఎన్నింటినో తీసుకోవటం జరిగింది. గత కొలది మాసాలలో పశ్చిమబెంగాల్ వామపక్ష సంఘటన ప్రభుత్వం ఉద్యోగుల ప్రయోజనాలను కాపాడే నిమిత్తం తీసుకున్న సాధారణ స్వభావం కలిగిన ముఖ్య నిర్ణయాలను గురించి ఒక అవగాహన కల్పించేందుకు దోహదపడే కొన్ని వివరాలను దిగువనిస్తాం.

### జి. ఓ. నెం. 5654–యఫ్. తేదీ 8–6–77

సమ్మెలు, పని నిలుపుదల కార్యక్రమాల సందర్భంగా ఆఫీసులలో విధి నిర్వహణకు హాజరు కానందుకుగాను ఉద్యోగుల కాన్ఫిడెన్షియల్ రిపోర్టులలో వ్రాయబడిన అడ్వర్స్ రిమార్కులనన్నింటినీ యీ వుత్తరువు ద్వారా ఆ రిపోర్టునుండి తొలగించారు.

### జి.ఓ. నెం. 1583– పి. యస్. తేదీ 29–6–77

భారత రాజ్యాంగంలోని 311 (2) (సి) నిబంధన క్రింద బర్తరఫ్ చేయబడిన రాష్ట్ర సమన్వయసంఘ నాయకులను, కార్యకర్తలను యీ వుత్తరువు ద్వారా తిరిగి వారి వారి వుద్యోగాలలో నియమించటం, పాతజీతపు బకాయిలను చెల్లించటం, ఇతర సర్వీసు సౌకర్యాలను కల్పించటం జరిగింది.

1971లో 13గురు నాయకులు, 1975లో 16 మంది నాయకులు, కార్యకర్తలు ఆ విధంగా బర్తరఫ్ చేయబడ్డారు.

### జి. ఓ. నెం. 5578–యఫ్– తేదీ 6–7–88

ఆఫీసుకు హాజరు కావటంలో ఆలస్యం జరిగిన ప్రతిరోజు ఒకపూట క్యాజువల్ లీవుకోత పెట్టటానికి అత్యవసర పరిస్థితికాలంలో ప్రభుత్వం ఉత్తరువుచేసింది. ఆ పాత వుత్తరువును ఈ వుత్తర్వు ద్వారా తొలగించటం జరిగింది.

### జి. ఓ. నెం. 5652–యఫ్– తేదీ 6–7–77

సమ్మెలలో, బంద్‌లలో రాష్ట్ర సమన్వయ సంఘం యిచ్చిన ఇతర కార్యక్రమాల్లో పాల్గొన్న కారణంగా ఉద్యోగులకు కాంగ్రెస్ ప్రభుత్వం కొన్ని సౌకర్యాలను నిరాకరించింది. ఎఫిషియన్సీబార్‌ను దాటటం సెలక్షన్ గ్రేడ్‌ను అందుకోవటం, ప్రమోషన్, ఇన్‌ఫర్మేషన్, క్వాజీపర్మనెంట్ లేదా పర్మనెంట్ హోదా కల్పించటంవంటి సౌకర్యాలు ఆ విధంగా నిరాకరించబడ్డాయి. కాంగ్రెస్ ప్రభుత్వం అమలు జరిపిన ఆ వుత్తరువువల్ల నష్టపడిన ఉద్యోగులందరికీ పాత తేదీలనుండి ఆ సౌకర్యాలు మిగతా వారితోపాటు అనుభవించే అవకాశం యీ వుత్తర్వు ద్వారా కల్పించబడింది.

### జి. ఒ. నెం. 5653 యఫ్. తేదీ 8–7–77

కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో సమ్మెలు, బంద్‌లు, పని నిలుపుదల ఉద్యమాల్లో పాల్గొన్న కారణంగా సర్వీస్‌బ్రేక్ వచ్చిన ఉద్యోగులందరికీ యీ వుత్తరువుద్వారా కండోన్ చేశారు.

### జి.ఓ.నెం. 184 87–9 పి.ఆర్. తేదీ 11–7–77

జానపద, వినోదశాఖకు చెందిన 6 గురు కళాకారులను యూనియన్ కార్యకలాపాలలో పాల్గొన్నందుకుగాను కాంగ్రెస్ ప్రభుత్వం 1973 లో బర్తరఫ్ చేసింది. ఈ ఉత్తరువుద్వారా వారందరినీ పాత జీతపు బకాయిలు, తదితర సౌకర్యాలతోసహా తిరిగి ఉద్యోగాలలో నియమించడం జరిగింది.

### జి. ఓ. నెం. 1681 పి.యస్. తేది 11–7–77

రాజకీయ ప్రాతిపదికపై సర్వీసునుండి నిర్బంధంగా రిటైరు చేయబడ్డ ఉద్యోగుల నందరినీ తిరిగి వారి వారి ఉద్యోగాలలో నియమించటం, వారికి పాతజీతపు బకాయిలు చెల్లించటం, ఇతర సర్వీసు సౌకర్యాలు కల్పించటం ఈ వుత్తరువుద్వారా జరిగింది.

### జి.ఓ. నెం. 5384 యం. కె. 4పి/7/77–11 తేదీ 11-7–77

అధికారంలోవున్న కాంగ్రెస్‌పార్టీకి చెందిన గూండాలచే దౌర్జన్యంగా ఆటంకం కల్పించబడి 1972 నుండి తమ విధి నిర్వహణ జరుపకుండా నిరోధింపబడిన 24 మంది పాడి పరిశ్రమ కార్మికులు ఈ వుత్తరువుద్వారా తిరిగి వారి ఉద్యోగాలలో నియమించ

బడ్డారు. పాతజీతపు బకాయిలు, ఇతర సర్వీసు సౌకర్యాలు కల్పించ బడ్డాయి. ఇందులో 8 మంది మస్తర్ రోల్ కార్మికులుగూడా వున్నారు.

### జి.ఓ. నెం. 7328 2యం–9/77
తేదీ 20–7–77

మూడవ తరగతి ఉద్యోగులకువలెనే ఉచిత వైద్యసౌకర్యం పొందటానికి నాల్గవ తరగతి ఉద్యోగులకుకూడా ఈ వుత్తరువు ద్వారా అవకాశం కల్పించబడింది.

### జి. ఓ. నెం. 7329 / 2 యం. 9/77
తేదీ 20–7–77

ఆస్పత్రిలో చికిత్స పొందిన కాలంలో మందులు కొనటానికి ప్రత్యేక వర్కులను సేవకులను, ఆయాలను నియమించినందుకు చెల్లించిన మొత్తాలను ప్రభుత్వం నుండి పొందటానికి యీవుత్తర్వు ద్వారా అవకాశం కల్పించబడింది.

### జి.ఓ. నెం. 1835 పి.యస్. తేదీ 4–8–77

ఉద్యోగాలలో నియామకానికి ముందు వారి వారి రాజకీయ పూర్వాపరాలను పరిశీలించే పద్ధతిని మొట్టమొదటి ఐక్యసంఘటన ప్రభుత్వం పడిపోయిన తర్వాత కాంగ్రెస్ ప్రభుత్వం ఆ పద్ధతిని తిరిగి ప్రవేశ పెట్టింది. ఉద్యోగాలలో నియమించే ముందు అయా అభ్యర్థుల రాజకీయ పూర్వాపరాలను పరిశీలించే పద్ధతికి యీ వుత్తరువు ద్వారా స్వస్తి చెప్పటం జరిగింది.

### జి.ఓ. నెం. 1839 పి.యస్. తేదీ 5–8–77

పోలీసు రిపోర్టుల ప్రాతిపదికపై ఉద్యోగాలనుంచి బర్తరఫ్ చేయబడినవారిని తిరిగి ఉద్యోగాలలో నియమించటం, ఉద్యోగాలలో నియమించకుండా నిలుపుచేయబడిన వారిని ఆ వుద్యోగాలలో నియమించటం, ప్రమోషన్లు యివ్వకుండా నిలుపుచేసినవారికి ప్రమోషన్లు యివ్వటం యీ వుత్తరువుద్వారా జరిగింది.

### జి. ఓ. నెం. 7464 యఫ్. తేదీ 22–8–77

వివిధ సమ్మెలలో, బంద్ లలో, సాధారణ సమ్మెలలో, పని నిలుపుదల ఉద్యమాలలో పాల్గొన్నందుకుగాను కాంగ్రెసుప్రభుత్వం ఉద్యోగుల జీతాలలో కోతపెట్టింది. ఈ వుత్తరువుద్వారా గతంలో ఆవిధంగా కోతపెట్టబడిన మొత్తాలను ఆయా వుద్యోగులకు చెల్లించటం జరిగింది. ఈ వుత్తరువుకు ఎంతో ప్రాధాన్యత వుంది. ఉద్యోగులకు సమ్మెచేసే హక్కుకలదనే విషయాన్ని రాష్ట్రప్రభుత్వం యీ వుత్తరువుద్వారా ఆచరణలో అంగీకరించింది.

### జి. ఓ. నెం. 2155 పి.యస్. తేదీ 15–9–77

పది సంవత్సరాలకు పైగా వరుసగా సర్వీసులో వున్న తాత్కాలిక ఉద్యోగులను గూర్చి పోలీసు వెరిఫికేషన్ పద్ధతికి యీ ఉత్తర్వు ద్వారా స్వస్తి చెప్పడం జరిగింది.

### జి. ఓ. నెం. 8376 యఫ్. తేదీ 23–9–77

నాల్గవ తరగతి కంటిజెంట్ ఉద్యోగులకు యీ ఉత్తర్వు ద్వారా వేతనాల తాత్కాలిక హెచ్చింపు వర్తింపజేశారు.

### జి. ఓ. నెం. 8593 యఫ్ తేదీ 29–9–77

దసరా పండుగ సందర్భంగా ప్రతి వుద్యోగికి వంద రూపాయలు చొప్పున ఎక్స్‌గ్రేషియా చెల్లింపు యీ వుత్తరువు ద్వారా జరిగింది. ప్రభుత్వోద్యోగులకు బోనస్ కోసం జరిగే పోరాటాల సందర్భంగా యీ వుత్తరువుకు ఎంతో ప్రాధాన్యత వుంది.

### జి. ఓ. నెం. 9087–యఫ్ తేదీ 15–10–77

కుటుంబ పింఛను సౌకర్యార్థము మరణానంతరము లేదా ఉద్యోగ విరమణానంతరము యిచ్చే గ్రాట్యుటీనుండి రెండునెలల జీత భత్యాలకు సమానమైన మొత్తాన్ని మినహాయించుకొనే పద్ధతి యీ వుత్తరువుద్వారా అంతమైంది.

### జి ఓ నెం 5120–యల్ డబ్ల్యు, తేదీ 17–10–77

విపత్కర పరిస్థితులలో మృతిచెందిన ప్రభుత్వోద్యోగి యొక్క కుమారుడు లేక కుమార్తె లేక సన్నిహిత బంధువునకు ఉద్యోగమివ్వటానికి యీ వుత్తరువు అవకాశం యిచ్చింది.

### జి. ఓ. నెం. 9716–యఫ్. తేది 16–11–77

ఈ వుత్తరువుద్వారా రాష్ట్రప్రభుత్వ ఉద్యోగులకు 5 గురు సభ్యులుగల వేతన సంఘాన్ని నియమించారు. జీవితావసరాల ప్రాతిపదికగా కనీస వేతనం, సమాన పనికి సమాన వేతనం, కరువు భత్యం సూత్రం మొదలైన అంశాలతోసహా విస్తృతంగా అనేక అంశాలను ఆ కమీషన్ పరిశీలనార్థం నివేదించారు.

### జి ఓ నెం 743–యఫ్ తేదీ 20–1–78

ప్రభుత్వ క్వార్టర్లలో నివసించే ప్రభుత్వోద్యోగి చెల్లించ వలసిన ఇంటి అద్దెను ఈ వుత్తరువుద్వారా తగ్గించారు. తక్కువ జీతాల ఉద్యోగులకు అత్యధిక ప్రయోజనం కల్పించారు.

### జి ఓ నెం 3868–యఫ్ తేదీ 25–3–78

ఎర్న్‌డ్‌లీవు కూడబెట్టుకొనే విషయంలో పర్మనెంట్ ఉద్యోగికి టెంపరరీ ఉద్యోగికి మధ్యగల తేడాను యీ వుత్తరువుద్వారా తొలగించారు. 180 రోజుల వరకు కూడబెట్టుకొనుటకు ప్రతి ఉద్యోగికి యిప్పుడు హక్కు ఏర్పడింది.

### జి ఓ నెం 3871–యఫ్ తేదీ 25–3–78

ఉద్యోగ విమరణ వయస్సు నిండిన తర్వాత రిటైర్‌మెంటు సమయంలో తమ ఖాతాలలో నిల్వయున్న ఎర్న్‌డ్‌లీవు కాలానికి ఉద్యోగులకు వేతనం చెల్లింపుకు ఈ వుత్తరువుద్వారా అవకాశం కల్పించారు. విపత్కర పరిస్థితిలో మరణించిన ఉద్యోగి యొక్క కుటుంబానికికూడా సౌకర్యాన్ని వర్తింపజేశారు.

### జి ఓ నెం 3940 (280)–యఫ్ తేదీ 28–3–78

వార్షిక కాన్ఫిడెన్షియల్ రిపోర్టులలో నమోదు చేయబడిన మెరిట్ ప్రాతిపదికగా ప్రమోషన్, కన్‌ఫర్‌మేషన్, సెలక్షన్‌గ్రేడ్ తదితర సర్వీసు సౌకర్యాలు కల్పించేందుకు అవకాశమిచ్చే పద్ధతి ఈ వుత్తరువు ద్వారా అంతమైంది. సీనియారిటీ ప్రాతిపదికగా ఆ సౌకర్యాలను కల్పించే పద్ధతి ప్రవేశపెట్టబడింది. ఇది తాత్కాలిక ఏర్పాటు మాత్రమే. రహస్య నివేదికల పద్ధతికి బదులుగా బహిరంగమైన శాస్త్రీయ పద్ధతిలో మెరిట్‌ను గుర్తించటానికి ఉపయోగపడే పద్ధతిని ప్రవేశపెట్టే విషయం పరిశీలనలో వుంది. ఈ వుత్తరువు ద్వారా అమలు జరిగే తాత్కాలిక ఏర్పాటు మూడు, నాలుగు తరగతుల ఉద్యోగాలకు,ఉద్యోగులకు మాత్రమే వర్తిస్తుంది.

## జి.ఓ నెం 4826 యఫ్ తేదీ 21-4-78

ఈ వుత్తరువుద్వారా రాష్ట్రప్రభుత్వ ఉద్యోగులకు సామూహిక భీమాపథక మొకదానిని ప్రవేశపెట్టారు. ఈ పథకం క్రింద ప్రతి ఉద్యోగి నెలకు రు. 8 లు చొప్పున చెల్లించాలి. సర్వీసులో వుండగా మృతిచెందిన ఉద్యోగి కుటుంబానికి జీవితభీమా సంస్థ రు. 12,000 లు చెల్లిస్తుంది. ఉద్యోగి రిటైరైనా, ఉద్యోగానికి రాజీనామాచేసినా ఈ పథకంక్రింద అతడు చెల్లించిన మొత్తాన్ని 6% వడ్డీతోచెల్లిస్తారు. ఈ పథకంక్రింద రాష్ట్రప్రభుత్వం ఒక్కొక్క ఉద్యోగి తరపున రు. 1.65 ల చొప్పున జీవితభీమాకు చెల్లిస్తుంది. పోలీసు సిబ్బందికికూడా దాదాపు యిదేమోస్తరుగా ప్రత్యేక పథక మొకదానిని ఏర్పాటుచేశారు.

## జి ఓ నెం 5357 (350) యఫ్ తేది 6-5-78

సమ్మెలు, బందులు, ట్రేడ్‌యూనియన్ కార్యకలాపాలలో పాల్గొన్న కారణంగా తమకు రావలసిన ప్రమోషన్లు, ఉన్నత పద పదవులలో నియామకాలు సెలక్షన్‌గ్రేడ్‌వంటి సౌకర్యాలు నిరాకరించబడి వారికంటె జూనియర్లకు ప్రాధాన్యతయిచ్చి ఆ సౌకర్యాలను కల్పించిన సందర్భాలలో 1972 నుండి నష్టపోయిన వారందరికీ వారికి న్యాయంగా రావలసిన స్థానాన్ని యీ వుత్తరువుద్వారా కల్పించారు. ఇంతకుముందే కన్‌ఫర్‌మేషన్ జరిగిన సందర్భాలు మినహా మిగిలిన వారందరి విషయంలోను ఈ సౌకర్యం కల్పించబడింది. ఇది ఒక చరిత్రాత్మకమైన నిర్ణయం. సర్వత్రా యీ నిర్ణయంపట్ల హర్షామోదాలు వ్యక్తమౌతాయి.

## జి ఓ నెం 6330-యఫ్ తేదీ. 6-6-78

ఈ ఉత్తర్వు ద్వారా పశ్చిమబెంగాల్ ప్రభుత్వోద్యోగులకు 1978 ఏప్రిల్ ఒకటవ తేదీ నుండి ఈక్రింది విధంగా కరువుభత్యం మంజూరు చేశారు.

1. మూలవేతనం నెలకు రు. 100 నుండి రు. 500 వరకు వచ్చే ఉద్యోగులకు నెలకు కనీసం రు. 25 లకు తగ్గకుండా వారి మూలవేతనంలో 8% కరువుభత్యం చెల్లిస్తారు.

2. నెలకు రు. 500 పైగా మూలవేతనం పొందే ఉద్యోగులకు నెలకు రు. 40కు తగ్గకుండా రు. 60 లకు మించకుండాను ఉండే పద్ధతిలో మూలవేతనంలో 6% కరువుభత్యం చెల్లిస్తారు.

రాష్ట్ర ప్రభుత్వోద్యోగులతోపాటు చట్టబద్ధ సంస్థల ఉద్యోగులు, ప్రాథమిక, సెకండరీ, తదితర విద్యాసంస్థల ఉపాధ్యాయులు, బోధనేతర సిబ్బందికూడా ఇదే పద్ధతి ప్రకారం అదనపు కరువుభత్యాన్ని పొందుతారు.

దాదాపు 7లక్షల 30వేల మంది ఉద్యోగులకు ఈ వుత్తరువు వల్లప్రయోజనం చేకూరింది. పశ్చిమబెంగాల్ రాష్ట్రంలో చౌకీదార్లు, దఫేదార్లు, తహశీల్దార్లయొద్ద, తాలూకా ఆఫీసులయొద్ద పనిచేసే ప్యూన్లు పూర్తికాలం పనిచేసే ప్రభుత్వోద్యోగులుకాదు. అలాంటి వారందరికి నెలకు రు. 10 లు కరువు భత్యం మంజూరు చేశారు.

---

## ఐక్య ఉపాధ్యాయ విధిగా చదవండి!

---

## నియమ నిబంధనలు

(16 వ పేజీ తరువాయి)

రహస్య నివేదిక తయారుచేసే అధికారిపైఅధికారికి ఉద్యోగి ఈ ప్రాతినిధ్యం పంపుకోవాలి.

రహస్య నివేదికలో వ్రాయబడ్డ వ్యతిరేక అభిప్రాయం శిక్ష (పనిష్‌మెంట్) కాదు. అందువల్ల దానిపై అప్పీలుకు అవకాశం లేదు. ప్రాతినిధ్యం (రిప్రజెంటేషన్)కు మాత్రమే అవకాశంఉన్నది.

ఉద్యోగి ప్రాతినిధ్యం పరిశీలించి పైఅధికారి దానిపై తగు చర్య తీసికుంటారు.

1. తాను జోక్యం చేసికోవాల్సిన అవసరం లేదని భావించినప్పుడు పై అధికారి ఉద్యోగి ప్రాతినిధ్యాన్ని తిరస్కరిస్తాడు.

2. ఉద్యోగిపై వ్యక్తపరచబడ్డ వ్యతిరేక అభిప్రాయం మరీ తీవ్రంగా ఉన్నదని భావించినప్పుడు పైఅధికారి వ్యతిరేక అభిప్రాయం యొక్క తీవ్రతను తగ్గిస్తాడు.

3. వ్యతిరేక అభిప్రాయం దురుద్దేశంతో చేయబడిందని కాని ఆధార రహితంగా చేయబడిందనికాని భావించినపుడు పై అధికారి వ్యతిరేక అభిప్రాయాన్ని తొలగిస్తాడు. ఇలా తొలగించడం చాల ప్రత్యేక పరిస్థితులలో మాత్రమే జరుగుతుంది.

వ్యతిరేక అభిప్రాయం యొక్క తీవ్రతను తగ్గించినప్పుడు లేక దాన్ని తొలగించినప్పుడు పై అధికారి ఆ విషయం రహస్య నివేదికలో వ్రాసి సంతకం చేయాలి.

ఉద్యోగి చేసిన ప్రాతినిధ్యాన్ని మాత్రం రహస్య నివేదికకు జోడించరాదు.

---

## ప్రకాశం జిల్లాలో యు.టి.యఫ్.పై అపార ఆదరణ

### మహాసభల సన్నాహాలు

జిల్లాశాఖ ఆధ్వర్యాన డిశంబరులో జరుగు మహాసభల దిగ్విజయానికి, భవననిధి వసూళ్ళకు జిల్లా అంతటా విస్తృతప్రచారం జరిగింది. ఆహ్వాన సంఘం ఏర్పడి అన్ని తాలూకాల్లో ఆహ్వానసంఘ సభ్యులు, యు. టి. యఫ్. కార్యకర్తలు దళాలుగా కదిలి ప్రతి పాఠశాలలో విరాళాలు సేకరిస్తున్నారు.

ఈ దళప్రచారంలో ప్రధానోపాధ్యాయులుకూడా పాల్గొనడం ప్రత్యేక విశేషం. ప్రతిచోట విరాళాలు యివ్వడం, పత్రిక చందాదారులుగాచేరడం, వెళ్ళిన ప్రతిచోట సభ్యత్వస్వీకరణతో జిల్లాలో యు. టి. యఫ్. ఎదురులేని శక్తిగా రూపొందుతున్నది. యువకులు అనేకమంది కార్యకర్తలుగా పనిచేయుటకు ముందుకువచ్చారు. చీమకుర్తి హైస్కూలులో 6 గురు జీవిత చందాదారులుగా చేరి ఆదర్శప్రాయంగా నిల్చారు. ఈదళాలకు రాష్ట్రసంఘ ప్రధానకార్యదర్శి శ్రీ ఎ.వి. స్వామి ఐక్యఉపాధ్యాయ సంపాదకులు శ్రీ మైనేని వెంకటరత్నం జిల్లాశాఖ వసూళ్ళలో విశేషంగా తోడ్పడ్డారు. జిల్లా ఉద్యమంలో ఈ మహాసభలు ఒక ప్రత్యేక మలుపుగా రూపొంది వేలాది ఉపాధ్యాయులను ఉద్యమంలో ఇముడ్చుకొనే అపార అవకాశాలు ఈ సందర్భంలో రూపొందాయి.




# గ్రహాంతరయానం

— స్వామి

మానవుడు ఊహ తెలిసినప్పటినుండి ఆకాశంలోని సూర్య చంద్రులను, నక్షత్రాలను వింతగా చూసి ఆరాధించేవాడు. వాటికి అనేక పేర్లు పెట్టి పురాణాలనే ఆకాశంలో లిఖించుకున్నాడు. పుష్పక విమానాలపై, మాయ తివాసీలపై ఊహాలోకాలలో విహరించాడు.

రాను రాను ఆధునిక విజ్ఞానం అభివృద్ధి చెంది, మానవుని ఊహాలకు రూపం ఏర్పడింది. ఉపగ్రహాలకు, గ్రహాలకు సుదూర నక్షత్రాలకు ప్రయాణాలకు సన్నద్ధమౌతున్నాడు. రాకెట్ ద్వారా చంద్ర మండలంపై దిగివచ్చాడు సూర్య కుటుంబంలోని గ్రహాల పరిశోధనకు స్వయంశోధిత నౌకలను పంపాడు. విశ్వాంతరాళ పరిశోధనకుకూడా నౌకలను పంపాడు. ఇలా కష్టపడి ఏమిసాధించేట్టు? భవిష్యత్‌లో అనేక ఉపయోగాలు కలుగవచ్చు. ఇతర గ్రహాలలో అరుదైన లోహాలు లభ్యం కావచ్చు. భూగోళంపై జనాభా అధికమైతే కొంతమందిని ఇతర గ్రహాలపైకి తరలించవచ్చు. సూర్యగోళం చల్లబడిపోతే మరో మండుతున్న నక్షత్రపు ఉపగ్రహానికి తరలి వెళ్ళవచ్చు.

అయితే గ్రహాంతర యానం చాలా వ్యయ ప్రయాసలతో, ప్రమాదాలతో కూడుకొన్నది. ఇంకా అనేకసమస్యలు పరిష్కరించ వలసి వున్నది. మనం భూమిపైనుండి చూస్తే ఆకాశం నీలంగా కనిపించుతుంది. నిజానికి ఆకాశం నీలంగాలేదు. భూమిపై సుమారు వేయిమైళ్ల పర్యంతం వాతావరణం వున్నది. సూర్యకాంతి వాతావరణంలోని, ధూళి, నీటి కణాలపై పడినప్పుడు, ఆ కాంతిలోని నీలికిరణ తరంగాలను అవి చెదరగొడతాయి. అందుచే ఆకాశం నీలంగా కనపడుతుంది, వాతావరణాన్ని దాటిపోతే వాస్తవానికి ఆకాశం నల్లగా కారుచీకటిగా దర్శనమిస్తుంది.

భూమిపైగల వాతావరణంలో ప్రాణవాయువు, నైట్రోజన్, ఆర్గాన్ మొదలైన వాయువులు ఉన్నాయి. వీటిని భూమి తనఆకర్షణ శక్తితో ఆకర్షించుకో గలిగింది. పదార్థం తక్కువగా వున్న చంద్ర మండలం ఆపని చేయలేక శూన్యంగా మిగిలిపోయింది. భూమండలంపై గల వాతావరణం కూడా అంతా ఒకేవిధంగా లేదు. నేలపై నుండి పైకి పోయిపోయి పల్చబడి పోతుంది. రెండు మైళ్ళ ఎత్తున విమానాలలో విహరించేవారికి సరిపడ గాలి లభ్యంకాదు. పర్వతాలు ఎక్కేవారు ప్రాణవాయువు కూడా మోసుకు పోవలసి వుంటుంది. భూమిపైగల వాతావరణంలో సగం 8 మైళ్ళ లోపునే కేంద్రీకరించి వుంది. భూమిపైకి 50 మైళ్ళు దాటిపోతే ప్రాణికోటి మనుగడకు అవసరమైన వాయువులు లభ్యంకావు.

భూమండలంపై ఆవరించియున్న ఈ వాతావరణంవల్ల అనేక ప్రయోజనాలు కలిగాయి. ప్రాణికోటి ప్రాదుర్భావానికి ఇది ఉపయోగపడింది. సూర్యునినుండి వెలువడిన అల్ట్రావయొలెట్ కిరణాలు సూటిగా భూమిపైబడితే ప్రాణికోటి నశిస్తుంది. వాతావరణం ఆ కిరణాలు భూమిపై పడకుండా నిరోధిస్తుంది. అందుకే ఇటీవల కొన్ని అగ్రరాజ్యాలు శతృదేశాలపై వాతావరణాన్ని తొలగింపజేసి, అల్ట్రావయొలెట్ కిరణాలు నేరుగా వారిదేశంపై పడునట్లుచేసి మారణహోమం సృష్టిస్తామని బెదిరిస్తున్నారు. అలాగే ఆకాశంలో విహరించే అనేక కోట్ల ఉల్కాలు భూమ్యాకర్షణశక్తికి లోనయి వేగంగా దూసుకవస్తూ, వాతావరణంలో భస్మమై పోతున్నాయి. భూమిపై వాతావరణం లేనిచో అవి నేరుగా భూమిపై పడి ఎంతో నష్టం జరిగేది.

భూమిపైనుండి విశ్వాంతరాళంలోనికి పయనించాలంటే భూమ్యాకర్షణశక్తినుండి తప్పించుకోవాలి. గంటకు 25 వేల మైళ్ళ వేగంగల్గిన రాకెట్‌లో పయనిస్తేతప్ప అది సాధ్యంకాదు. భూమి ఆకర్షణశక్తిలో జీవిస్తున్న మనం, అది దాటిపోతే చాలా యిబ్బందులకు గురౌతాం. రక్తప్రసారంలోను, తిండిలోను, పడకలోను అనేక యిబ్బందులు కల్గుతాయి. నోటిలో పెట్టుకున్నదేదీ క్రిందికి దిగదు. గ్లాసులో నీరు నోటిలోపడదు. పైన ఏదో, క్రిందఏదో తెలియదు. అన్ని వస్తువులు తేలియాడుతాయి. అక్కడ ఏ ఆకర్షణశక్తి లేనందువల్ల యీ యిబ్బందులు కల్గుతాయి.

మనచర్మంపై వాతావరణపు వత్తిడి ప్రతి చదరపు అంగుళంపై 18 టన్నులు వుంటుందని అంచనా. అమాంతంగా యీవాతావరణాన్ని దాటి శరీరంపై ఏ రక్షణా లేక పైకిపోతే బాంబులా టప్‌మని పేలిపోతాం. వాటనన్నిటిని అధిగమించి అంతరిక్ష నౌకలో గాలి, నీరు, ఆహారంతో పయనిస్తున్నా, ఉష్ణపాతాలు, అల్ట్రావయొలెట్ కిరణాల ప్రమాదం వుండనేవుంది.

గంటకు 25 వేల మైళ్ళతో అంతరిక్ష నౌకలో పయనిస్తే సూర్యకుటుంబంలో వున్న గ్రహాలు చేరటానికి 40, 50 సంవత్సరాలు పడుతుంది. అలెక్కన నక్షత్రాలకు వెళ్లడం అయ్యేపనికాదు.

కాంతి సెకండుకు 1,86,000 మైళ్ళు పయనిస్తుంది. ఆవేగంతో పయనించడం మానవునికి యిప్పట్లో సాధ్యంకాదు. అందులో సగం వేగంతో పయనించినా భూమికి దగ్గరలోగల నక్షత్రమైన ఆల్ఫా సెంటారైను చేరటానికి 18 సంవత్సరాలు పడుతుంది.

కొందరు అంతరిక్షనౌకను కొన్ని కుటుంబాలతో అన్ని సౌకర్యాలు కల్పించి ప్రయోగిస్తే, అందులోనే పిల్లలు పుట్టి, పెరిగి పెద్దవారై, అలా కొన్నితరాలు గడిచేటప్పటికి, వారు కొన్ని సుదూర నక్షత్రాలు గ్రహాలు పరిశీలించి తిరిగి రాగలరని వూహిస్తున్నారు.

మానవ మేధస్సు కొన్నిటిని యిప్పటికే సాధించింది. మరి కొన్ని పరిష్కరించవలసి వుంది. మానవునికి అసాధ్యం లేదు గదా!

పశ్చిమ బెంగాల్ వరదభాధితుల నిధి
యీ క్రింది అడ్రసుకు పంపండి
West Bengal Chief Minister Relief Fund
Writers Building CALCUTTA-700 001



# చెన్నుపాటి భవననిధి

## గత నెలవరకు అందినది 40,139-60

చలసాని వెంకట రామారావు (కార్యదర్శి, కృష్ణాజిల్లాశాఖ) గారి ద్వారా రు 2286-00

శ్రీ యల్. ఆర్. మోహనరావు పటమట 100-00
శ్రీ కె. వి. యస్. వర్మ కాకిగడప 100-00
శ్రీ యలమంచిలి నాగేశ్వరరావు, దోనార్, జడ్. పి. హైస్కూలు పటమట 250-00
,, కామినేని నాగభూషణం, సర్పంచ్, పటమట 225-00
,, మోహన్‌దాస్ చిత్రమందిర్ ,, 250-00
,, దుర్గామహల్ ,, 250-00
,, పొందుగు వీరభద్రరావు, కొనేరువారివీధి ,, 200-00
,, టి. యస్. ఆర్. కృష్ణయ్య, హెడ్మాష్టర్, జడ్ పి. హైస్కూలు, గొడవర్రు 100-00
,, చలసాని వెంకటరామారావు,జడ్.పి.ఎస్.విడమానూరు 100-00
,, కోనేరు లోకేశ్వరరావు, హెడ్మాష్టరు, పటమట 50-00
,, గుత్తికొండ జగన్మోహనరావు, కరస్పాండెంట్, అమరవాణి, పటమట 50-00
శ్రీమతి కంఠంనేని విశాలాక్షి, ప్రజాశక్తినగర్,విజయవాడ 50-00
శ్రీ అడుసుమల్లి వెంకటాద్రి, జడ్.పి. హైస్కూలు, విడమానూరు 40-00
శ్రీమతి సూరపనేని జమున ,, ,, 35-00
,, పి. జయప్రద ,, ,, 25-00
శ్రీ లంక సుబ్బారావు ,, ములపాడు 25-00
,, తుమ్మల రాఘవేంద్రరావు ,, పటమట 25-00
,, యార్లగడ్డ రామారావు ,, గొడవర్రు 25-00
,, కూరాకుల తిరపతయ్య ,, పటమట 23-00
,, వి. వెంకటేశ్వరరావు ,, విడమానూరు 20-00
,, ఎ. వెంకటరామారావు ,, నున్న 20-00
,, కె. రామమోహనరావు ,, ,, 20-00
,, కె. బలరామమూర్తి ,, పటమట 20-00
,, కె. ప్రసాదరావు, విజయలక్ష్మి అగ్రోసర్వీసు ,, 25-00
,, యం. బోసుబాయి, జడ్.పి. హైస్కూలు,విడమానూరు 15-00
,, రంగారావు ,, పటమట 15-00
,, కె. యస్. ఆర్, ప్రసాద్ ,, ,, 15-00
,, వై. సురేంద్రబాయి ,, ,, 15-00
శ్రీ టి. యస్. ఆర్. ఆంజనేయులు, జడ్. పి. హైస్కూల్ నున్న 15-00
శ్రీమతి సిహెచ్. వనజాక్షి ,, పటమట 13-00
శ్రీ కె. వెంకటేశ్వరరావు, కోనేరువారి వీధి ,, 10-00
,, వి. శ్రీరామచంద్రమూర్తి(సాయిచంద్ర ట్రేడర్స్) ,, 10-00
,, కె. పూర్ణబ్రహ్మయ్య, జడ్.పి.హైస్కూలు,పటమట 10-00
,, వి. సుబ్బారావు ,, ,, 10-00
,, వి. వెంకటరత్నం ,, ,, 10-00
,, కె. సత్యనారాయణ ,, గొడవర్రు 10-00
,, వి. రామారావు ,, ,, 10-00
శ్రీమతి యం. నిర్మలాదేవి ,, ,, 10-00
,, యం. జయశ్రీ ,, విడమానూరు 5-00
,, పి. సుందరమ్మ ,, ,, 5-00
శ్రీ యల్. నారాయణరావు ,, పటమట 5-00
,, కె. యల్. యన్. శాస్త్రి ,, ,, 5-00
,, యస్. సుబ్బారావు ,, ,, 5-00
,, వై. కోటేశ్వరరావు ,, ,, 5-00
,, కె. యస్. ఆర్. శాస్త్రి ,, ,, 5-00
,, జె. వి. అప్పయ్యశర్మ ,, ,, 5-00
శ్రీమతి బి. పద్మజ ,, ,, 5-00
,, వి. వి. లక్ష్మి ,, ,, 5-00
శ్రీ వై. వెంకయ్య ,, గొడవర్రు 5-00
,, టి. రాధాకృష్ణమూర్తి ,, ,, 5-00
,, యు. రామచంద్రరావు ,, తాడేపల్లి 5-00
,, డా. పి. నమరసింహులు, ఎం.ఎ., పి.హెచ్ డి., ఢిల్లీ 25-00
హెడ్మాష్టర్ అండ్ స్టాఫ్, యు. పి స్కూలు, పెదతాడేపల్లి, ప.గో జిల్లా. 58-00
శ్రీ డి. రామిరెడ్డి దంపతులు, ఈతముక్కల, ప్రకాశంజిల్లా 500-00 (కార్యదర్శి, యు టి.యఫ్.)
శ్రీ జి. వెంకటరత్నం, (విజయవాడ, కృష్ణాజిల్లా)గారిద్వారా 245-00
,, యం. ఏసురత్నం, ప్రధాన కార్యదర్శి, కృష్ణాజిల్లా గారిద్వారా 60-00

శ్రీ షేక్ ఖాసిం (కార్యదర్శి, యల్లసిరి సెంటర్ శాఖ, కోటసమితి, నెల్లూరుజిల్లా) గారి ద్వారా రు. 130/-

శ్రీ యం. వెంకట్రామిరెడ్డి, మున్సిఫ్, ఈశ్వర్‌వాక 20-00
,, పి. వెంకటశేషారెడ్డి సర్పంచ్, యల్లసిరి 10-00
,, ఎ. సుబ్రమణ్యం ఈశ్వరవాక 15-00
,, జి. కృష్ణయ్య ,, 10-00
,, పి. సుందరమూర్తి టీచర్, కొత్తగుంట 5-00
శ్రీమతి జె. జయమణి ,, చిట్టమూరు 5-00
శ్రీ షేక్ అమీర్‌బాషా ,, అరవపాలెం 5-00
,, ఎ. గురుస్వామి ,, దరకాస్తు 5-00
,, కె. వరదరాజన్ ,, యల్లసిరి 5-00
శ్రీమతి వి. వీలమ్మ ,, అరవపాలెం 5-00
శ్రీ ఇ. అబ్రహాం ,, బయ్యవారికండ్రిగ 5-00
,, షేక్ ఖాసిం టీచర్ ఈశ్వరవాక 5-00
,, కె. కృష్ణారెడ్డి ,, ,, 5-00
శ్రీమతి వై. శ్యామల ,, పాటిమిట్ట 5-00
,, సి.హెచ్. కృష్ణవేణి ,, మన్నెమాల 5-00
,, యం. మేరి ,, యల్లసిరి, హరిజనవాడ 5-00
,, యు. ప్రమీల సుకుమారి ,, చిట్టమూరు 5-00

శ్రీ ఎ. నాగయ్య ,, కోతలగుంట 5_00
,, షేక్ కాలేషా ,, చిట్టమూరు 5_00

శ్రీ యస్. సుధాకరరావు (కార్యదర్శి, టి.ఎ. సెంటర్, కేసవరం, కోటనమితి, నెల్లూరుజిల్లా) గారి ద్వారా రు. 50_00

శ్రీ యస్. సుధాకరరావు టీచర్ కేసవరం 10_00
,, కె. చంద్రశేఖరయ్య ,, ,, 5_00
,, ఎ. సుబ్రహ్మణ్యం ,, మద్దాలి 5_00
,, యస్. గన్నయ్య ,, మద్దాలికండ్రిక 5_00
,, వై. సింహాచలం ,, అముదాలకండ్రిక 10_00
శ్రీమతి యస్. శాంతకుమారి ,, కొండుగుంట 10_00
,, వి. శ్యాతరీవ ,, మద్దాలి 5_00

శ్రీ ఎ. కేశవులు (కార్యదర్శి, యు. టి. యఫ్., కేసవరం సెంటర్, కోటనమితి, నెల్లూరుజిల్లా) గారి ద్వారా రు. 45/-

శ్రీ ఎ. కేశవులు టీచరు, సిద్దమ్మకండ్రిక 10_00
,, యం. వెంకటేశ్వరరావు ,, చిన్నైదు 5_00
,, ఆర్. పి. సత్యనారాయణ ,, ,, 5_00
శ్రీమతి యస్. రాజెమ్మ ,, ,, 5_00
,, బి. కమలమ్మ ,, ,, 5_00
,, వి. గ్రేస్ విజయకుమారి ,, చంద్రశేఖరపురం 5_00
,, వై. బాబయ్య ,, వరూవారిపాలెం 5_00
, ఆర్.వి.జి. శిరోమణి ,, రాఘవాపురం 5_00

శ్రీ షేక్ ఖాదర్‌బాషా (జిల్లా కౌన్సిలర్, కోటనమితి నెల్లూరు జిల్లా) గారి ద్వారా రు. 35/-

శ్రీ షేక్ ఖాదర్‌బాషా టీచర్ వాకాడు 5_00
,, షేక్ సలాం సాహెబ్ ,, ,, 5_00
,, ఎ. వెంకటరామయ్య, టీచర్, బాలిరెడ్డిపాలెం, హరిజనవాడ 5_00
,, సి.హెచ్. పద్మనాభరావు, టీచర్, వెంకటరెడ్డిపాలెం 5_00
శ్రీ సి.హెచ్. వరదరాజులు టీచర్ కొండూరు 5_00
,, షేక్ మీరాసాహెబ్ ,, కల్లూరుకొత్తపాలెం 5_00
,, యస్. పిచ్చిరెడ్డి ,, వాకాడుగొల్లపాలెం 5_00

శ్రీ ఆర్. భాస్కర్‌రెడ్డి (ఉపాధ్యక్షులు, కోటనమితి) గారి ద్వారా 15_00
,, యస్. భవానీశంకరరావు, వల్లిపేడు 5_00
,, ఆర్. సి.హెచ్. అగ్రవాల్ ,, 5_00
,, కె. క్రిష్ణయ్య ఉదతావారిపాలెం 5_00
,, జె. జార్జిసుందరం, (కార్యదర్శి, మూలపదవకేంద్రం కోటనమితి) గారి ద్వారా 30_00
,, వి. రాజరత్నం, బుసపాలెం 5_00
,, వి. చెంగయ్య, విమ్మవానితిప్ప 5_00
,, జె. జార్జిసుందరం, శ్రీ హరిపురం 5_00
,, సి.హెచ్. పద్మనాభరెడ్డి, పూడిరాయిదొరువు 5_00
,, యస్. శ్యామసుందరరావు, వంబలి 5_00
,, పి. సుబ్బరాయుడు, తీపలపూడి 5_00

శ్రీ టి. పుల్లయ్య, (అధ్యక్షులు యు. టి. యఫ్, మెట్టు సెంటర్‌శాఖ, కోటనమితి) గారిద్వారా రు. 50/-

శ్రీ వాకాటి పుట్టారెడ్డి, గునపాటిపాలెం 5_00
,, మారంరెడ్డి శ్రీనివాసులురెడ్డి ,, 5_00
,, దువ్వూరు బాలకృష్ణారెడ్డి ,, 5_00

## చందా దారులకు - కార్య కర్తలకు

1. పత్రిక మీకు చేరిన వెంటనే మీ అడ్రసు ప్రక్కగల చందా నెంబరు డైరీలో నోట్ చేసుకోండి.

2. అడ్రసు మార్పులుగాని, పత్రిక అందకపోవడం గురించిగాని వ్రాసేటప్పుడు విధిగా **చందా నెంబరు** తెలపండి- లేనిచో పరిశీలింపబడవు.

3. చందాదారులు అడ్రసు విడి అక్షరాలతో, పిన్ కోడ్‌తో వ్రాయండి.

4. కార్యకర్తలు డూప్లికేటులో అడ్రసుల లిస్టులు పంపిన, నంబర్లు యిచ్చి ఒకటి పంపగలం.

5. పత్రిక సొమ్ము యం. ఒ. చేయువారు ఎడిటర్ ఐక్యఉపాధ్యాయ, అకులవారివీధి విజయవాడ_2 అడ్రసుకు పంపండి. యం. ఒ. కూపను క్రింద మీ పూర్తి అడ్రసు వ్రాయడం మరచిపోకండి.

6. సంఘం సొమ్ము యం. ఒ. చేయువారు ప్రధాన కార్యదర్శి ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ అకులవారివీధి, విజయవాడ_2 అడ్రసుకు పంపండి.

7. పత్రిక సొమ్ము బ్యాంకు డ్రాఫ్టు ద్వారా వంపువారు **"IKYAUPADHYAYA"** పేర ఏ బ్యాంకు నుండి అయినా క్రాసుచేసి పంపవచ్చు.

8. సంఘము సొమ్ము బ్యాంకు డ్రాఫ్టు ద్వారా పంపువారు **"A. P, United teacher's federation"** పేరిట ఏ బ్యాంకు నుండి అయినా క్రాసుచేసి పంపండి.

9. చెన్నుపాటి భవన నిధికి యం. ఓ. చేయువారు ప్రధాన కార్యదర్శి పేరను, బ్యాంకు డ్రాఫ్టు ద్వారా అయిన **"A. P. U. T. F. CHENNUPATI BULIDING FUND"** అనుపేర ఏ బ్యాంకు నుండి అయినా క్రాసు చేసి పంపించండి.

10. పత్రికకుగాని, సంఘమునకుగాని, భవన నిధికిగాని సొమ్ము పంపువారు ఎట్టి పరిస్థితులలోను వ్యక్తుల పేర పంపరాదు.

11. జీవిత చందాదారులు ఫోటోలు పంపించిన చాలు నెగెటివ్‌లు అక్కరలేదు.

,, మారంరెడ్డి వెంకటరెడ్డి ,, 5_00
,, దువ్వూరు లక్ష్మణరెడ్డి ,, 5_00
,, మారంరెడ్డి బలరామరెడ్డి ,, 5_00
,, వాకాటి రామస్వామిరెడ్డి ,, 5_00
,, మారంరెడ్డి మునిసుందరంరెడ్డి ,, 5_00
,, వన్నారెడ్డి వీరాస్వామిరెడ్డి ,, 5_00
,, వాకాటి కృష్ణారెడ్డి ,, 5_00

శ్రీ వి. జీవానందం (ఉపాధ్యక్షులు, యు. టి. యఫ్. కోటనమితి) గారి ద్వారా రు. 31/-

శ్రీ కె. చంద్రశేఖరరెడ్డి, దుగ్గరాజపట్నం 11_00
శ్రీమతి ఎ. కృష్ణవేణి ,, 5_00
,, ఎ. రాగమ్మ ,, 5_00
,, పి. రూప్సీ, కొండూరు పాలెం 5_00
,, కె. శ్రీనివాసులు, వాళ్ళపాలెం 5_00

43,674_60




# రహస్య నివేదికలు (కాన్ఫిడెన్షియల్ రిపోర్ట్స్)

శ్రీ బి. నరసింహారావు

సామ్రాజ్యవాద విధానంలోను, వలసపరిపాలనా పద్ధతిలోను, నియంతృత్వ వ్యవస్థలోను మాత్రమే రహస్య నివేదిక (కాన్ఫిడెన్షియల్ రిపోర్ట్)లకు స్థానం వున్నది. ప్రజాస్వామ్య పద్ధతిలోను, సోషలిస్టు విధానంలోను రహస్య నివేదికలకు ఎట్టిస్థానం వుండరాదు.

అందుకే అన్నివుద్యోగ సంఘాలు రహస్య నివేదికలను రద్దుచేయాలని కోర్తున్నాయి. అయినా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఈ పద్ధతిని ఇంతవరకు రద్దుచేయకపోవడం చాలావిచారకరం. పైగా ప్రస్తుత ముఖ్యమంత్రిగారు రహస్య నివేదికలను ప్రస్తుతానికి రద్దు చేయబోమని శాసన సభాముఖంగా ప్రకటిస్తున్నారు.

ఉద్యోగంలో నియమించడానికి ముందు అభ్యర్థి గత చరిత్ర (యాంటిసిడెంట్స్)పై పోలీసు విచారణ జరిపించడం లోగడ ఉద్యోగుల ప్రమోషన్‌కు వారి రహస్య నివేదికలను ఆధారంచేసుకోవడం కూడ ప్రజాస్వామ్య విరుద్ధచర్య.

బ్రిటిషు సామ్రాజ్యవాద ప్రభుత్వం తన క్రింద పనిచేసే ఉద్యోగులలో ఆత్మాభిమానాన్ని, ఆత్మగౌరవాన్ని నశింపచేసి వారిని కేవలం తమ జోహుకుందార్లుగా, భజనపరులుగా తయారుచేయడానికి ఈ రహస్య నివేదికా విధానాన్ని ఉపయోగించుకున్నది. స్వాతంత్ర్యానంతరం 31 సంవత్సరాలకు కూడ ఈ పద్ధతి రద్దు కాకపోవడం ఏవిధంగా సమర్థనీయం?

## రహస్య నివేదికల నిర్వహణ

రహస్య నివేదికల నిర్వహణకు సంబంధించిన నియమాలు జి.ఒ.యం.యస్. నం. 1385 జనరల్ ఎడ్మినిస్ట్రేషన్ (సర్వీసెస్) డిపార్ట్‌మెంట్ తేది 31-10-1961 లో పొందుపరచబడ్డాయి.

అందులో సాంవత్సరిక రహస్య నివేదిక (యాన్యువల్ కాన్ఫిడెన్షియల్ రిపోర్టు) ఉద్దేశాలు ఈక్రింది విధంగా వివరించబడ్డాయి.

1. ఉద్యోగి శారీరకంగా, మానసికంగా తన ఉద్యోగానికి ఎంతవరకు అర్హుడో తెలిసికోవడం.

2. ఉద్యోగి చట్టాలను, నియమ నిబంధనలను, సాంప్రదాయాలను తనపనిలో తెలివి తేటలతో అమలు పరుస్తున్నదీ, లేనిదీ తెలిసికోవడం.

3. తనక్రింది ఉద్యోగులపట్ల, పై అధికారులపట్ల, సహోద్యోగులపట్ల ఉద్యోగి ప్రవర్తనని అంచనా కట్టడం.

4. ప్రజల (పబ్లిక్)తో ఉద్యోగి సంబంధాన్ని అంచనా కట్టడం.

రహస్య నివేదికలలో మూడురకాల ఫారాలున్నాయి 'ఎ' ఫారం గజిటెడ్ ఆఫీసర్లకు వాడ్తారు. 'బి' ఫారం యన్ జి వో.లకు వాడ్తారు. 'సి' ఫారం సాంకేతిక ఉద్యోగాలు (టెక్నికల్ పోస్టు) నిర్వహించే గజిటెడ్ ఆఫీసర్లకు వాడ్తారు.

ఈ నివేదికల్ని వాటిని తయారుచేసే అధికారి స్వయంగా వ్రాయాలి. లేదా స్వయంగా టైప్ చేయాలి.

రహస్య నివేదికలను తయారుచేయవలసిన అధికారి సంవత్సరంలో జులై తర్వాత బదిలీఐతే ఆయన తన క్రింది ఉద్యోగులు ఒక్కొక్కరిపై విడివిడిగా ఒక్కో నివేదికకాని, లేక సూక్ష్మంగా తన అభిప్రాయం (నోట్)కాని తయారుచేసి తన తర్వాతవచ్చే అధికారికి ఇవ్వాలి. వాటిలో అవసరమనుకున్న వాటిని క్రొత్త అధికారి తన సాంవత్సరిక రహస్య నివేదికలో పొందుపరచాలి.

## ప్రత్యేక నివేదిక (స్పెషల్ రిపోర్టు)లు

అవసరమను కున్నప్పుడు పై అధికారులు ఏ ఉద్యోగి పైన ఐనా ప్రత్యేక నివేదిక (స్పెషల్ రిపోర్టు)ను కోరవచ్చు. ఈ నివేదిక ఉద్యోగికి సంబంధించిన ఒక ప్రత్యేక విషయంపై కోరబడవచ్చు. ఈ ప్రత్యేక నివేదికను సాంవత్సరిక రహస్య నివేదికా విధానంలో తయారు చేయాల్సిన అవసరం లేదు. ఉద్యోగికి సంబంధించిన ఏ ప్రత్యేక విషయంపై నివేదిక కోరబడిందో ఆ విషయానికి మాత్రమే ప్రత్యేక నివేదిక పరిమితమై వుంటుంది. అడిగిన విషయాన్ని తెలిసికొనేందుకు ఏఏ చర్యలు తీసికున్నదీ, నివేదిక ఏకాలానికి సంబంధించినదీ నివేదిక పంపే అధికారి ప్రత్యేక నివేదికలో తెలియజేయాలి.

అవసరమనుకున్నప్పుడు అధికారి తన క్రింది ఏ ఉద్యోగి పైన ఐన ప్రత్యేక నివేదిక తయారుచేసి తన పై అధికారులకు పంపవచ్చు.

## వ్యతిరేక అభిప్రాయం (యాడ్వర్స్ రిమార్క్స్)

ఉద్యోగిపై తయారుచేసిన రహస్య నివేదికలో అధికారి ఉద్యోగిపై వ్యతిరేక అభిప్రాయా (యాడ్వర్స్ రిమార్క్స్) లను, అననుకూల అభిప్రాయా(అన్‌ఫేవరబుల్ రిమార్క్స్) లను వ్యక్తపరచే అవకాశం ఉన్నది. అలా జరిగినప్పుడు అతనిపై రహస్య నివేదికలో వ్యక్తపరచబడ్డ వ్యతిరేక అభిప్రాయాలను, అననుకూల అభిప్రాయాలను అన్నిటిని ఉద్యోగికి అధికారి వ్రాతపూర్వకంగా తెలియజేయాలి. అలా తెలియజేసినట్లుగా రహస్య నివేదికలో నమోదు చేయాలి.

వీలైనంతవరకు వ్యతిరేక అభిప్రాయం వ్యక్తపరచినప్పుడు అధికారి అలా వ్యక్తపరచడానికి తగినకారణాలను, సాక్ష్యాధారాలను చూపించాలి. ఐతే ఏ సాక్ష్యాధారాలు చూపించకుండ కేవలం తనకు కలిగిన అభిప్రాయాలు (ఇంప్రెషన్స్) మాత్రమే వ్రాసే అవకాశం అధికారికి ఉన్నది. ఇది చాల హేతురహితమూ, నిరంకుశమూ, అయినపద్ధతి.

తనపై వ్యక్తపరచబడ్డ వ్యతిరేక అభిప్రాయాలకు వ్యతిరేకంగా పైఅధికారులకు ఉద్యోగి ప్రాతినిధ్యం పంపుకోవచ్చు.

(మిగతా 12 వ పేజీలో)

# ఉపాధ్యాయుల బిడ్డలకు ఉచిత విద్యా సౌకర్య కల్పనకు ప్రభుత్వ హామీ

## విద్యామంత్రితో ఫేప్టో సమన్వయ సమావేశం

1978 అక్టోబరు 19, 20 తేదీలలో విద్యామంత్రితో ఫేప్టో పక్షాన సమన్వయ సమావేశం జరిగింది. ఫేప్టో పక్షాన అసెంబ్లీకి సమర్పించిన 38 సమస్యలపై ఆ సమావేశంలో చర్చలు జరిగాయి. విద్యామంత్రితోబాటు పాఠశాల విద్యా డెరెక్టర్ విద్యాశాఖ కార్యదర్శి, తదితర అధికారులు ఆ చర్చల్లో పాల్గొన్నారు.

(1) కేంద్ర ప్రభుత్వ అనుమతిపొంది రాబోవు శాసన సభా సమావేశంలో విద్యాబిల్లు ప్రవేశ పెడతామని (2) రిటైర్‌మెంట్ వయసు 60 సం. లను పెంచే విషయం ప్రభుత్వ పరిశీలనలో ఉన్నదని (3) 1-4-68 పూర్వపు ఎరియర్సు యీసంవత్సరం పదిలక్షలు విడుదలచేసి ఆ సొమ్ము రిటైరైన వారికి, చనిపోయిన ఉపాధ్యాయులకు చెల్లిస్తామని (4) ఎయిడెడ్ ఉపాధ్యాయుల జీతాలు చెక్కుల ద్వారా చెల్లిస్తామని (5,8) ప్రభుత్వోద్యోగులకున్న అన్నిసౌకర్యాలు ఎయిడెడ్, స్థానిక సంస్థలవారికి గూడా వర్తింపజేస్తామని (6) పెంపకరీపోస్టులు పర్మినెంట్ చేసే విషయం పరిశీలనలో ఉన్నదని (7) సక్రమంగా నడవని ప్రయివేటు విద్యా సంస్థలను స్వాధీనం చేసుకొంటామని (9) తమిళనాడు ప్రభుత్వానికివ్రాసి వివరాలురాగానే ఎయిడెడ్ ఉపాధ్యాయులకు గూడా కుటుంబసంక్షేమ పథకం వర్తింపజేస్తామని (10) ఇంటర్మీడియెట్ విద్య యూనివర్సిటీలకు అనుబంధించేవిషయం పరిశీలనలో ఉన్నదని (11) జూనియర్ లెక్చెరర్ల సర్వీసు డిశంబరు నెలలోగా క్రమబద్ధం చేస్తామని (12) వారికి 700-1600 స్కేలు ఇచ్చేవిషయం పి.ఆర్ సి. పరిశీలనలో ఉన్నదని (13, 14) 1-4-73కు పూర్వం రిటైరయిన వారికి లిబరలైజ్‌డ్ పెన్షన్ ఇచ్చుటపరిశీలనలో ఉన్నదని (15) సెకండరీ గ్రేడ్ స్కేలు, గ్రేడ్ II పండిట్ స్కేలుతో సమానంచేసే విషయం పి. ఆర్. సి. పరిశీలనలో ఉన్నదని (16) పి.ఇ టి.లకు 10 సం॥ల సర్వీసుఉన్నవారికి ప్రమోషన్ త్వరలో ఇస్తామని (17) డ్రాయింగ్, ఆర్ట్, క్రాఫ్ట్‌టీచర్లకు గ్రేడ్ I స్కేలుఇస్తామని (18) పదిసంవత్సరాల సర్వీసుగల అన్‌ట్రయిండ్ ఆర్ట్, క్రాఫ్ట్, డ్రాయింగు టీచర్లకు ఎగ్జంప్షన్ ఇస్తామని (19) బి. యి డి లను సెకండరీగ్రేడ్‌కు మిగిలిన సెలక్షన్ గ్రేడ్ పోస్టులు ఫైనాన్స్ వారితో సంప్రదించి విడుదల చేస్తామని (20) మినిమం పెన్షన్ రు. 100 ఇచ్చుటకు ప్రయత్నిస్తామని (21) అందరికి ఇంటి అద్దె ఇచ్చే విషయం పరిశీలింప గలమని (22) గ్రేడ్ II పండిట్స్‌కు ఇతరులకు అదనపు అర్హతగల వారికి అదనపు ఇంక్రిమెంట్లు ఇచ్చుటకు త్వరలో ఆర్డర్లు ఇవ్వగలమని (23) ఆదాయ పరిమితి పదివేలు పెంచే విషయం సోషల్ వెల్‌ఫేర్ డిపార్ట్‌మెంట్‌కు వ్రాస్తామని (24) ఉపాధ్యాయుల బిడ్డలకుఉచిత విద్యాసౌకర్యం కల్పించగలమని (25) జూనియర్ కాలేజీలలో అదనంగా ఒక హెడ్మాష్టరును నియమించే విషయం పరిశీలిస్తామని (26) ఉపాధ్యాయ విద్యార్థి నిష్పత్తి తగ్గింపు పరిశీలనలో ఉన్నదని, వెంటనే ఎయిడెడ్, ఏకోప్రస్కూళ్ళకు వదలిస్తామని (27) అన్ని పాఠశాలలకు పూర్తి స్టాఫ్ త్వరలో నియామకపు ఉత్తర్వు లిస్తామని (28) ఏకోపాధ్యాయ పాఠశాలల్లో ఇద్దరు ఉపాధ్యాయుల్ని నియమించటానికి చర్యలు తీసుకుంటున్నామని (29) యు. పి. స్కూళ్ళలో తెలుగు, హిందీ పండితుల పి ఇ.టి.ల నియామకాన్ని ప్లాన్‌ప్రకారం చేస్తున్నామని (30) పాఠశాలలకు ఫర్నిచర్, లేబరేటరీ సౌకర్యాలు మెరుగుపర్చటానికి పూనుకొంటున్నామని (31) అన్‌ట్రైనింగ్ వారికి అదనపు సెక్షన్లు తెరిచి శిక్షణావకాశాలు కల్పిస్తామని (32) విద్యా విషయాలలో ఉపాధ్యాయ సంఘాల సహకారం తీసుకొంటామని (33) సమస్యా పరిష్కారానికి సమన్వయ సమావేశాలు రెగ్యులర్‌గా జరిపిస్తామని (34) పాఠశాలల గ్రాంటు కమిషన్ నియామక విషయం పరిశీలిస్తామని తెల్పి మిగిలిన సమస్యలకు తమ అంగీకారాన్ని తెల్పటం జరిగింది. అవి జూనియర్ లెక్చరర్లుగా ప్రమోషన్ పొందిన ఎయిడెడ్ స్థానిక సంస్థల ఉద్యోగుల సర్వీసు, జీతాలకు రక్షణ ఇవ్వటం (2) జె. యల్.కు యి.ఓ డి. వేతనాలు (3) ఎయిడెడ్ టీచర్లకు ఇంటి అద్దె ప్రభుత్వోద్యోగులకు ఇచ్చిన తేదీ నుండి అమలు జరపటం (4) హెడ్మాష్టర్లను, ప్రిన్సిపాల్స్‌ను నాన్ వెకేషన్ డిపార్టుమెంటుగా గుర్తించటం.

---

## "పాపం ! పంతులు!"

**శ్రీ టి. వి. వి. సత్యనారాయణరావు, అండలూరు.**

పంతులు పాఠాలు చెప్పగలడు
పిల్లల భవిష్యత్తు బంగారుబాటగా తీర్చిదిద్దగలడు.
భావితరాలకోసం శ్రమించగలడు.
వర్తమానంకోసం పరిశ్రమించగలడు.
గత కాలానికి పునాదిరాయిగా నిలబడగలడు.
కానీ—తనదాకావస్తే
ప్రతిదానికీ అర్థంచెప్పే పంతులు
తన బ్రతుక్కొక అర్థం చెప్పుకోలేడు.
కూరగాయల లెక్కలు కూలంకషంగా చెప్పేపంతులు
సంతలో నిలబడి ఒక్క కూర కొనుక్కోలేడు.
సైన్సు పాఠాల్లో రాకెట్లమీద ప్రయాణంచేసే పంతులు
నిత్యజీవితంలో సైకిలుమీద ప్రయాణం చేయలేడు
ఒక్కసారిగా భూగోళంచుట్టి వచ్చే పంతులు
తన ఇంట్లో బియ్యం నిండుకున్న సంగతి చెప్పుకోలేడు.
పదిమంది రాక్షసుల కథలు చెప్పే పంతులు
అప్పుల వాళ్ళను చూస్తే అమడ దూరం పరుగెత్తుతాడు!

---

## ఆదర్శ కృషి

ప. గో. జిల్లా నిస్సాకోడేరు సమితి, కోరుకొల్లులో శ్రీ యం. గాంధిరాజుగారు 50 మందితో యువజన సంఘాన్ని నెలకొల్పి దాని ఆధ్వర్యాన గ్రంథాలయాన్ని నడుపుతున్నారు.

నిరక్షరాస్యతా నిర్మూలన, చెడు అలవాట్లు నుండి యువకులను మళ్ళించి చైతన్యపరచుట, ఆరోగ్య పారిశుద్ధ్య జ్ఞానము, సంఘసేవ మొదలయిన లక్ష్యాలతో పట్టుదలతో కృషి సాగిస్తున్న ఆ కార్యకర్తకు ఇవే మా అభినందనలు,

# రాజధానిలో రాయబారాలు

రాష్ట్రసంఘ పక్షాన హైద్రాబాద్‌లో పంచాయితీరాజ్ మంత్రి, విద్యామంత్రి, విద్యాశాఖ కార్యదర్శి, పాఠశాలల విద్యా డైరెక్టర్, పరీక్షల కమీషనర్ తదితర అధికారుల్ని కలిసి 1978 అక్టోబరు 18, 19, 20 తేదీలలో రాయబారాలు జరపటం జరిగింది.

ఉపాధ్యాయులందరికీ దీపావళి పండుగ ముందు 27వ తేదీన జీతాలు ఇవ్వాలని, దసరా శలవుల్లో ఓటర్ల లిస్టులు వ్రాసిన కాలానికి లీవు క్రెడిట్ ఉత్తర్వు లివ్వాలని, డి. యస్. సి. టీచర్లను వేసవి శలవుల జీతం ఇవ్వాలని, విద్యా సంవత్సరం మధ్యలో జరిపే అక్రమ బదిలీలు రద్దు చేయాలని, టి.యస్.యల్.సి. సప్లిమెంటరీ ఫలితాలు వెంటనే ప్రకటించాలని, శ్రీమతి చిన్నక్కయ్య పరీక్ష ఫలితం వెంటనే ప్రకటించాలని, మిస్ మేరీ థామస్ (ఖమ్మం) జీతం వెంటనే చెల్లించాలని, శ్రీ డి. రమేష్‌బాబు (కృష్ణా) అప్పీలుపై న్యాయం కలిగించాలని, శ్రీమతి కె. అలీసమ్మ (విజయవాడ) కు వెంటనే పోస్టింగ్ అర్డరు ఇవ్వాలని, శ్రీ యస్. రామచంద్రరావు (ప.గో)కు అడిషనల్ ఇంక్రిమెంట్లు ఇవ్వాలని, శ్రీ పి. ఉమామహేశ్వరరావు (వరసాయపాలెం) కు పే ప్రొటెక్షన్ ఇవ్వాలని, శ్రీ టి. శ్రీనివాసరావు (యాజలి)గార్కి జరిగిన అన్యాయం సరిజేయాలని, సామర్లకోట మునిసిపల్ టీచర్ల జీతాలు రికవరీ నిలుపుదలకు వెంటనే ఉత్తర్వు లివ్వాలని వివిధ వ్యక్తిగత, సమిష్టి సమస్యలపై మెమోరాండాలిచ్చి చర్చించటం జరిగింది.

దీపావళి పండుగకు 27 న జీతాలు ఇచ్చుటకు ఉత్తర్వు లివ్వటం జరిగింది. లీవు రిజర్వుకు ఉత్తర్వులిస్తామని హామీయిచ్చారు. డి. యస్. సి. టీచర్ల వేసవి శలవుల జీతం వెంటనే ఇవ్వటానికి అంగీకరించారు. సప్లిమెంటరీ పరీక్షలు వెంటనే ప్రకటిస్తామన్నారు. మిగిలిన అన్ని సమస్యలు తప్పక పరిష్కరిస్తామని హామీఇచ్చారు.

పై రాయబార వర్గంలో శ్రీయుతులు కె. నారాయణరావు, ఎ. వెంకటస్వామి, జి. లక్ష్మయ్య గార్లు పాల్గొన్నారు. శాసనమండలి సభ్యులు శ్రీ యం. మాధవరావు, శ్రీ యం. జె. మాణిక్యారావు గార్లు దీనికి సహకరించారు.

**కృష్ణాజిల్లా శాఖ :** 9-10-78 న జిల్లాశాఖ కార్యవర్గ విస్తృత సమావేశం శ్రీ యస్. రామకోటేశ్వరరావు అధ్యక్షతన విజయవాడలో జరిగింది. ప్రధాన కార్యదర్శి శ్రీ యం. ఏసురత్నం సమర్పించిన కృషివివేదిక చర్చానంతరం ఆమోదింపబడింది. ఈ సమావేశానికి యు.టి.యఫ్. అధ్యక్ష, ఉపాధ్యక్షులు శ్రీ కె. నారాయణరావు, శ్రీ యస్. సీతారామాచారి, ప్రధాన కార్యదర్శి శ్రీ ఎ. వెంకటస్వామిగార్లు హాజరై రాష్ట్రవ్యాప్త రిపోర్టులిచ్చారు. జిల్లాలో ఉద్యమ పటిష్టతను, వివిధ క్యాంపెయిన్ల నిర్వహరణకు సూచన లిచ్చి ప్రోత్సహించారు.

పిదప సమితివారీ సభ్యత్వ, పత్రికా, భవన నిధి కోటాలు తీసుకోబడ్డాయి. అక్టోబరు, నవంబరు నెలలలో క్యాంపెయిన్లు జయప్రదం చేయటానికి కార్యక్రమం తీసుకోబడింది. అంతేగాక సంఘ నిర్వహణకు ప్రతి కార్యవర్గ సభ్యుడు రు. 10 లు జనరల్ ఫండ్ ఇవ్వాలని, 10 పత్రికల చందాలు చేర్పించాలని, దాతలనుండి ఉపాధ్యాయులనుండి భవననిధి విరివిగా వసూలుచేయాలని నిర్ణయింపబడింది. కోటాలు అధిగమింపగలమని సభ్యులెల్లరు దృఢదీక్ష వెల్లడించారు.

# పలుచోట్ల జీవితచందాల స్కీములు

పత్రిక ఆర్థిక సుస్థిరతకు, ప్రెస్ కొనుగోలుకు జీవిత చందాలు ఉధృతంగా చేర్పించాలని యు టి. యఫ్. పిలుపిచ్చింది.

దానిని స్కీములద్వారా పెంపొందించే కార్యక్రమం ప్రప్రథమంగా ప.గో.జిల్లా మొగల్తూరు సమితి కార్యకర్తలు ప్రారంభించి ముందుకు తీసుకుపోయారు.

ఆ బాటలో పయనిస్తూ ప్లాన్‌ప్రకారం ఉభయగోదావరి జిల్లాలు పోటాపోటీగా చందల సంఖ్యలో వృద్ధిచేస్తున్నాయి.

ఆ అనుభవాలతో ఉత్సాహంపొందిన కార్యకర్తలు మహబూబ్‌నగర్, ప్రకాశం, ఖమ్మం జిల్లాల్లో స్కీముల్ని ప్రవేశపెట్టి విస్తరింపజేశారు.

నూతనంగా చీరాల, వరంగల్ పట్టణాలలోను, నెల్లూరు జిల్లాలోను, కొత్తగూడెం సమితిలోను నూతన స్కీములు ప్రారంభమయ్యాయి.

నల్గొండ జిల్లాలో లైబ్రరీల పేర పత్రికలు పోయేట్టు దాతల్ని ప్రోత్సహించి జీవిత చందాదార్లుగా చేర్పిస్తున్నారు.

నెల్లూరుజిల్లాలో అఫీసుబేరర్లందరూ స్కీముద్వారా జీవితచందాదార్లుగాచేరి నూతనసాంప్రదాయాన్ని సృష్టించారు.

ఖమ్మంజిల్లాలో ఒక్కారాపల్లి యు. పి. స్కూలులోనే 5 గురు జీవిత చందాదారులై ఆదర్శంగా నిల్చారు.

—ఈ విధంగా జీవిత చందాల్ని పెంపొందించేకృషి అన్నిజిల్లాల్లో ఒక ఉద్యమరూపంలో ప్రారంభమయింది.

ఆ కార్యకర్తలందరికీ మా జేజేలు !

త్యాగ దృక్పథంతో సహకరిస్తున్న ఉపాధ్యాయ వర్గానికి, ఉద్యమాభిమానులకు మా అభినందనలు.

ఈఆదర్శాన్ని యింకా ముందుకు తీసుకుపోయి, అన్ని సమితుల్లోనూ స్కీములు ప్రారంభించి జీవిత చందాల్ని పెంపొందించి పత్రిక ఆర్థిక సుస్థిరతకు ప్రెస్ కొనుగోలుకు తోడ్పడవలసిందిగా అందరికీ విజ్ఞప్తి చేస్తున్నాము.

## స్కీము వివరాలు

1. ఒక్కొక్క స్కీములో 12 మంది సభ్యుల్ని జేర్చి, ముఖ్యులొకరు బాధ్యతవహించాలి.

2. నెలనెలా ఒక్కొక్కరినుండి రు. 10 చొప్పున వసూలుచేసి ఫొటోతో సహ రు 118/- అఫీసుకు పంపి ఒక్కొక్క పేరు నమోదుచేయిస్తూ ఉండాలి.

3. స్కీము ప్రారంభించింది మొదలు మొదటిచందా అందగానే పన్నెండుమందికీ పత్రికలు పంపబడతాయి.

4. సంవత్సరం తిరిగేసరికి 12 జీవిత చందాలు పైవిధంగా పూర్తవుతాయి.

—ఈవిధంగా ఆర్థిక సౌలభ్యంకొరకు అయాజిల్లాల్లో స్కీములు ప్రారంభింపబడి కొనసాగుతున్నవి. —సం॥

# ఆదర్శ పాఠశాలల పేరుతో అశాస్త్రీయ విధానములు పరచకండి!

## విశాఖజిల్లా నూతన కౌన్సిల్ విజ్ఞప్తి

విశాఖజిల్లా, అనకాపల్లి పట్టణ శాఖల సంయుక్త నూతన కౌన్సిల్ సమావేశాలు శ్రీ పి.సాంబమూర్తి అధ్యక్షతన 15-10-78న అనకాపల్లిలో అత్యుత్సాహ వాతావరణంలో జరిగాయి. ఆదర్శ పాఠశాలల పేరిట విద్యార్థుల మనసుల్లో భావవాదాన్ని ప్రవేశపెట్టి కాలగమనాన్ని వెనక్కు నెట్టటాన్ని ఖండిస్తూ ఆ స్థానంలో శాస్త్రీయ విద్యావిధానాన్ని ప్రవేశ పెట్టాలని కౌన్సిల్ డిమాండ్ చేసింది. ఆ సమావేశాలకు 100 మంది హాజరయ్యారు.

రాష్ట్రశాఖ ఉపాధ్యక్షుడు శ్రీ వి. సూర్యనారాయణరాజు తన ప్రధానోపన్యాసంలో యు.టి.యఫ్. ఆశయాల్ని, కార్యక్రమాల్ని వివరించారు. శాసన మండలి సభ్యులు శ్రీ పి. వి. చలపతిరావు సమస్యా పరిష్కార కృషిలో తమ అందదండల్ని వెల్లడించారు. జిల్లాశాఖ ప్రధాన కార్యదర్శి శ్రీ ఎ బాబూరావు నివేదిక సమర్పిస్తూ 1978 లో మరొక 4 నూతన సమితి శాఖలు ఏర్పడినందుకు కార్యకర్తలకృషి కొనియాడుతూ మరింత ఉత్సాహంతో ఉద్యమవ్యాప్తికి పూనుకోనాలని ఉద్బోధించారు. పెందుర్తి నక్కపల్లి, గంట్యాడ, శృంగవరపుకోట విజయంపేట, మునచింగిపుట్టి భోగాపురం సమితులకు చెందిన ప్రధానకార్యదర్శులు చర్చల్లో పాల్గొంటూ తమ కృషి నివేదికలు సమర్పించారు అలాగే అనకాపల్లి పట్టణశాఖ అధ్యక్షులు పట్టణ కృషి రిపోర్టు ఇచ్చారు. సంఘ సభ్యులేగాక అనకాపల్లి, రావికమతం కశింకోట, సబ్బవరం, కె. కోటపాడు సమితుల నుండి ప్రత్యేక ఆహ్వానాలు కూడా బహిరంగసభకు వచ్చాయి. రైల్వేవారి ఆకస్మిక సమ్మె వలన శాసనమండలి సభ్యులు శ్రీ ఎం. మాధవరావు గారు అంచెలవారీ బస్సుప్రయాణం సాగించి ఆలస్యంగా రావటం జరిగింది.

అయినా వారిరాక నాధారంగా చేసుకొని జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు 16-10-78న పట్టణ పాఠశాలల్ని దర్శించి సమస్యల్ని సేకరించి మునిసిపల్ అధికార్లతో చర్చించటం జరిగింది. జడ్ పి. కార్యదర్శి, డి. ఇ. ఓ. గార్లను కలిసి సమస్యల్ని రిప్రజెంట్ చేయటం జరిగింది. వివిధ గ్రేడ్సులో పనిచేస్తున్న పండితులను, సెకండరీ టీచర్లను అప్ గ్రేడు చేస్తామని, జిల్లాలో పాఠశాలలకు అదనంగా 200 బి. యిడి. పోస్టుల శాంక్షన్‌కు ఉన్నతాధికారులను కోరతామని అధికారులు చెప్పేరు. ఆ రాయబారాల్లో శ్రీ మాధవ రావుగారితోపాటు అధ్యక్షులు శ్రీ పి.సాంబమూర్తిగారు పాల్గొన్నారు.

శ్రీ వి. సూర్యనారాయణరాజు పర్యవేక్షణలో అధ్యక్షులుగా శ్రీ పి. సాంబమూర్తి ఉపాధ్యక్షులుగా సర్వశ్రీ జి, యం. కృష్ణారావు, జె. అప్పలనాయుడు, జె. వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శిగా శ్రీ ఎ. బాబూరావు, కార్యదర్శులుగా శ్రీయుతులు ఫక్కి వెంకట రావు, కె. వి. సుబ్బారావు యం. కృష్ణమూర్తి, మరి 10 మంది కార్యవర్గ సభ్యులు ఎన్నికయ్యారు.

అనకాపల్లి పట్టణ శాఖకు అధ్యక్షులుగా శ్రీ బి. డేవిడ్, ఉపాధ్యక్షులుగా శ్రీ ఎ. యల్. అప్పారావు, ప్రధాన కార్యదర్శిగా శ్రీ కె. సూర్యనారాయణశాస్త్రి కార్యదర్శిగా శ్రీ యస్ నాగభూషణ రావు ఎన్నికయ్యారు.

**వరంగల్ జిల్లాశాఖ :** ఇటీవల ప్రభుత్వం పాలసీగా అమలు పరుస్తున్న ఆదర్శ పాఠశాలల కార్యక్రమాన్ని వెంటనే ఉపసంహరించాలని, ఆ విధానాలు సమాజాన్ని వెన్నక్కు తీసుకు పోయేవని 22-10-78న శ్రీ పి చక్రపాణి అధ్యక్షతన జిల్లావిస్తృత కార్యవర్గ సమావేశం తీర్మానించింది.

ప్రధాన కార్యదర్శి శ్రీ యం. లక్ష్మినారాయణ సమర్పించిన కృషి నివేదికపై చర్చల్లో సర్వశ్రీ జి. మల్లయ్య, యం. సుందరయ్య, యం. సుదర్శనం, పి.సి. రాఘవరావుగార్లు పాల్గొని ఉద్యమ వ్యాప్తికి తగు సూచనలు చేశారు. పిదప బి.యి.డి. కరస్పాండెన్స్ కోర్సులు అన్ని యూనివర్సిటీలలో ప్రవేశపెట్టాలని, జడ్. పి. లో సప్లిమెంటరీ బిల్సు ఎప్పటికప్పుడు మంజూరు చేయాలని, 1976 కు పూర్వం కుటుంబనియంత్రణ చేసుకొన్నవారికి కూడ ప్రోత్సాహక ఇంక్రిమెంట్లు ఇవ్వాలని, పండుగ అడ్వాన్సులు జడ్. పి. టీచర్లకు కూడ ఇవ్వాలని వివిధతీర్మానాలు చేశారు. జిల్లాలో ఉద్యమవ్యాప్తికి వివిధ క్యాంపెయిన్లు సాగించటానికి పథకరచన చేసుకొన్నారు.

**రాయబారాలు :** జిల్లాశాఖ పక్షాన జడ్. పి. ఆఫీసు, డి. ఇ. ఓ. కార్యాలయాల అధికారులతో వివిధ సమస్యలపై రిప్రజెంట్ చేసి సమస్య పరిష్కారానికి కృషిచేయటం జరిగింది. జడ్.పి. ఖాళీపోస్టుల్లో ప్రమోషన్లు ఇవ్వటానికి ఖచ్చితమైన సీనియారిటీ పాటించాలని 17-10-78 నుండి 19-10-78 వరకు ప్రత్యేక కృషి చేసి తెలుగు, హిందీ డ్రాయింగ్ టీచర్ల సీనియారిటీ లిస్టుల్ని సరి చేయించటం జరిగింది. అక్రమ బదిలీలు ఉపసంహరింప జేయాలని రిప్రజెంట్ చేయటం జరిగింది. అలాగే డి. ఇ. ఓ. ఆధీనంలో ఎయిడెడ్ టీచర్లకు బడ్జట్ రిలీజ్ చేయించి, జీతాలు ఎరియర్సు ఇప్పించటం జరిగింది. ప్రభుత్వ పాఠశాలల ఉపాధ్యాయుల అక్రమ బదిలీలు సరిచేయించటం జరిగింది పై రాయబారాల్లో, సమస్యా పరిష్కారసాధనలో సర్వశ్రీ పి. చక్రపాణి, ఎం. లక్ష్మినారాయణ, ఎం. సుదర్శనం, జి. మల్లయ్యగార్లు పాల్గొన్నారు.

**జనగామ శాఖ:** వరంగల్ జిల్లా జనగామ శాఖ యు.టి.యఫ్. సభ్యులు శ్రీ విఠలాచార్యగారి అధ్యక్షతన 14-10-78 సమావేశమయ్యారు. రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శ్రీ కె. భద్రయ్య గారి పర్యవేక్షణలో అధ్యక్షులుగా శ్రీ జి. రామకృష్ణారావు, ఉపాధ్యక్షులుగా శ్రీ కె. వి. సుబ్బారావు, ప్రధాన కార్యదర్శిగా శ్రీ పి. మాధవ, కార్యదర్శిగా శ్రీ జి. కృష్ణమూర్తి కార్యవర్గ సభ్యులుగా సర్వశ్రీ వి. వరహరిస్వామి, యం. డి. గౌస్, డి. లక్ష్మినరసింహా రావు గార్లను ఎన్నుకున్నారు.



తూ.గో. జిల్లాశాఖ: జిల్లా శాఖ సబ్ కమిటీ సమావేశం శ్రీ పి.బి. ముత్తారావు అధ్యక్షతన 24-9-78న రాజమండ్రిలో, లూథరన్ హైస్కూలులో జరిగింది. ఇటీవల పెద్దాపురంలో జరిగిన విద్యా మహాసభల్ని సమీక్షిస్తూ ప్రధానకార్యదర్శి శ్రీ వి. సూర్యనారాయణ రాజు నివేదిక సమర్పించారు. సభల్ని దిగ్విజయం చేసిన వారందరికీ కృతజ్ఞతలు తెలియజేశారు. విద్యుష్టమైన ఉత్తర్వులున్నా ఉపాధ్యాయ సమస్యా పరిష్కారంలో విపరీత జాప్యం చేస్తున్న వివిధ సమితులు, డి.ఇ.ఓ కార్యాలయాలపట్ల సభ్యులు ఆందోళన వెళ్ళబుచ్చారు. సమస్యల్ని వెంటనే పరిష్కరించాలని మేనేజిమెంట్లను కోరుతూ సమావేశం తీర్మానించింది. చర్చల్లో సర్వశ్రీ జి. చిన్నయ్య, కె. బ్రహ్మాజీరావు, టి. వెంకట్రావు, బి. లచ్చారావు, జి.యస్ మూర్తి, ఎ. సూర్యారావు, డి. త్రిమూర్తులు, కె. విజయభాస్కరరావు, కె. ఎస్. సాల్మన్‌రాజు, శ్రీమతి కె. గ్రేస్ పాల్గొన్నారు. ప్రసిద్ధ హేతువాది ప్రొఫెసర్ కోవూర్ మృతికి, అలాగే ఇటీవల వరద ప్రమాదాల్లో మృతిచెందినవారికి సమావేశం తన గాఢ సంతాపం తెలియజేస్తూ శ్రద్ధాంజలి ఘటించింది. రాజమండ్రి వి. టి. కాలేజి అధ్యాపకులు చేస్తున్న సమ్మెను బలపరుస్తూ సమావేశం వారికి పూర్తి మద్దతును ప్రకటించింది.

రాజానగరం సమితిశాఖ : సమితి శాఖ కార్యవర్గ విస్తృత సమావేశం 22-9-77న జిల్లా సంఘాధ్యక్షులు శ్రీ పి. బి. ముత్తారావుగారి అధ్యక్షతన జరిగింది. విద్యుష్టమైన ఉత్తర్వులున్నా సమితి కార్యాలయంలో జరుగుతున్న విపరీత జాప్యానికి సమావేశం తీవ్ర నిరసన తెలియజేసింది. అక్టోబరు 14 లోగా అపరిష్కృత సమస్యల్ని పరిష్కరించకపోయినచో అక్టోబరు 16న సమితి కార్యాలయం ఎదుట ధర్నా జరుపుటకు, అక్టోబరు 5న కార్యాచరణ కమిటీ ఏర్పాటుచేయుటకు సమావేశం ఏకగ్రీవంగా తీర్మానించింది.

సిపియారిటీ ప్రకారం ప్రధానోపాధ్యాయుల నియామకం, పట్టణానికి 8 కి.మీ. లోపుగల గ్రామాల్లో పనిచేస్తున్నవారి ఇంటిఅద్దె అలవెన్సు, ఆంధ్రోద్యమకాలంలో సెలవులో అదనంగా పనిచేసిన 14 రోజులకు సంపాదిత సెలవు 1వ తేదీకి జీతాలు, భార్యాభర్తల్ని ఒకేచోటకు బదిలీ మొదలగు కోర్కెలతో 22-9-78 న బి.డి.ఓ. గార్కి ధర్నా నోటీసు ఇవ్వడమైనది.

బాపట్ల సమితిశాఖ : 24-9-78న బాపట్ల ఎ.టి.యం. హైస్కూలులో సమితిశాఖ కార్యవర్గ సమావేశం శ్రీ పి. రామకోటేశ్వరరావు అధ్యక్షతన జరిగింది. ప్రధాన కార్యదర్శి శ్రీ టి. శ్రీనివాసరావు, బి డి ఓ తో జరిగిన సమన్వయ సమావేశం, చర్చల వివరాలు తెలియజేశారు. పిదప కె. నారాయణరావు జిల్లా సంఘం తరపున హైదరాబాద్‌లో ప్రదర్శన ముఖ్యమంత్రికి మెమొరాండం, విద్యామంత్రితో కోఆర్డినేషన్ సమావేశ రిపోర్టు ఇచ్చారు. నూతన సంవత్సరం సభ్యత్వం, కార్యక్రమాల విషయంపై శ్రీ సుదర్శనం (సమితి సంఘాధ్యక్షుడు) శ్రీ సి.హెచ్. జ్ఞానసుందరం, సి హెచ్. సుబ్బారావుగార్లు తగు సూచనలుచేస్తూ ప్రసంగించారు.

సన్మానం : తూ గో. జిల్లా అమలాపురం సమితిలో పనిచేసి రిటైరయిన ప్రాథమికోపాధ్యాయులు సర్వశ్రీ ఎం.సాహెబు, ఎ. రుద్రరాజు, బి సూర్యనారాయణరాజుగార్లకు భీమనపల్లి కేంద్రోపాధ్యాయ సంఘం వారు ఘనంగా సన్మానించి వారి సేవల్ని కొనియాడారు.

పెనుమంట్ర సమితి శాఖ : సమితి కార్యవర్గ సమావేశం 22-10-78 న శ్రీ వి. నారాయణస్వామిగారి అధ్యక్షతన పెనుగొండలో జరిగింది. ప్రధాన కార్యదర్శి శ్రీ పి. వెంకట్రావు సమర్పించిన కృషి నివేదిక చర్చానంతరం ఆమోదించబడింది. పిదప వివిధ సెంటర్ల కార్యదర్శులు సర్వశ్రీ కె. సత్యనారాయణమూర్తి, యం. బాపన్న జె. అప్పలస్వామిగార్లు రిపోర్టులిచ్చారు. కార్యకర్తలు వివిధ క్యాంపెయిన్ల కార్యక్రమాలు సమీక్షించుకొని తగునిర్ణయాలు తీసుకొన్నారు.

21-10-78 న సమితిశాఖ తరపున బి డి ఓ. గారిని కలిసి పి. డి. రెండవ వాయిదా చెల్లింపు, సప్లిమెంటరీ బిల్స్ ఎరియర్లు, హెడ్మాష్టర్ల డ్యూటీ అలవెన్సుపై డి.ఏ. ఇచ్చుట, కంటింజెన్సీలు, రివైజ్ చేయటం, సీనియారిటీ లిస్టులు అన్ని సెంటర్లకు అందించుట మొదలగు సమస్యలపై చర్చించారు.

ఆ చర్చల్లో ప.గో.జిల్లా కార్యదర్శి శ్రీ వి. శ్రీరామమూర్తి, సమితిశాఖ ప్రధాన కార్యదర్శి శ్రీ పి. వెంకట్రావు, కార్యదర్శి శ్రీ బి. డేవిడ్, ఉపాధ్యక్షులు శ్రీ ఎస్. ఎస్. ప్రకాశరావుగార్లు పాల్గొన్నారు.

## రాజభవన్‌కు ఊరేగింపు, గవర్నర్‌కు మెమొరాండం సమర్పణ

ఫేప్టో నాయకత్వాన వివిధ ఉపాధ్యాయ సంఘాలకు చెందిన 500 మంది 1978 అక్టోబర్ 29 వ హైదరాబాద్‌లో పబ్లిక్‌గార్డెన్సు నుండి ఊరేగింపుగా వెళ్ళేరు. వివిధ బ్యానర్లతో, ప్లేకార్డులతో, నినాదాలతో ఆ ఊరేగింపు రాజభవన్‌కు చేరింది.

ఇరవై మందితో కూడిన ఒక ప్రతినిధివర్గం (ఫేప్టో కార్యవర్గం) గవర్నర్‌ను కలిసి ఉపాధ్యాయుల సమస్యలపై మెమొరాండం ఇచ్చారు. శ్రీ గవర్నర్ దాన్ని వివరంగా చదివి, అనుమానాలు అడిగి నివృత్తి చేసుకున్నారు.

తాను ఒక హైస్కూలు హెడ్మాష్టరుగా పనిచేసి రిటైరైనానని, మెమొరాండంలోగల కోర్కెలన్నీ న్యాయసమ్మతమైనవేనని, విద్యాశాఖ, ఆర్థికశాఖ మంత్రులతో అన్ని సమస్యలపై చర్చించి ముఖ్యమంత్రితో మాట్లాడి పరిష్కారానికి సహకరిస్తానని అన్నారు.

తదుపరి గవర్నర్‌తో జరిపిన సంప్రదింపుల్ని బయట వేచి వున్న ప్రదర్శకులకు ఫేప్టో అధ్యక్ష, ప్రధా నకార్యదర్శులు వివరించారు.

# రామచంద్రపురంలో యు. టి. యఫ్ విజయం

తూర్పుగోదావరి జిల్లా రామచంద్రపురం మునిసిపాలిటీలో ఉపాధ్యాయులకు 1958 రీ స్పెసిఫికేషన్ ఎరియర్సు రాక అనేక యిబ్బందులు పడుతున్నారు. వారిలో చాలా మంది రిటైర్డు అయి వున్నారు. ఎన్ని రాయబారాలు జరుపుకున్నా ఫలితంలేని కారణంగా అక్టోబరు 5వ తేదీ లోపు చెల్లించాలని లేనిచో 6వ తేదీ నుండి మునిసిపల్ ఆఫీసు ఎదుట ధర్నా చేయగలమని జిల్లాశాఖ ప్రధాన కార్యదర్శి శ్రీ వి. సూర్యనారాయణరాజు నోటీసు యిచ్చారు. మునిసిపల్ కమీషనర్ శ్రీ రాజుతో సంప్రదించి రిటైరు అయిన 13 మందికి సుమారు 20 వేల రూపాయలు ఎరియర్సు చెల్లించారు. మిగిలిన వారికి తొందరలో చెల్లిస్తామని హామీ యిచ్చారు. ఫలితంగా ప్రత్యక్ష నోటీసును వాయిదా వేసుకున్నారు.

"పది సంవత్సరాలుగా రెగ్యులరైజేషన్, ప్రొబేషన్ డిక్లరేషన్‌లు కాకుండా వున్నవారందరికి చేసి, రిటైర్డు ఉపాధ్యాయులకు 20 వేలుపైగా ఎరియర్సు చెల్లించిన కమీషనరు శ్రీ జి. శ్రీరామూర్తి గార్కి జిల్లాశాఖ తరపున శ్రీ సూర్యనారాయణరాజు కృతజ్ఞతలు తెల్పారు.

అనేక సంవత్సరాలుగా అపరిష్కృతంగా వున్న దీర్ఘకాల సమస్యలు యు.టి.యఫ్. ద్వారా పరిష్కారమయినందుకు మునిసిపల్ ఉపాధ్యాయులు ఆనందిస్తూ యు.టి.యఫ్ పట్టణశాఖ నిర్మాణమునకు నిశ్చయించుకున్నారు.

**తెనాలి పట్టణశాఖ :** 9–10–78 మునిసిపల్ బాలుర హైస్కూలలో శ్రీ జి. ఎ. అప్పారావుగారి అధ్యక్షతన పట్టణశాఖ విస్తృత కౌన్సిల్ సమావేశం జరిగింది. జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీ టి. అంజిరెడ్డి, రాష్ట్రశాఖ తరపున శ్రీ యం. వెంకటరత్నం హాజరై సందేశాలిచ్చారు. పిదప ఆళ్వారు రెసిడెన్షియల్ హైస్కూలు టీచర్లకు గత మార్చినుండి, శ్రద్ధానంద హైస్కూలు టీచర్లకు గత జులైనుండి రావల్సిన బకాయి జీతాలు వెంటనే ఇవ్వాలని, గత మూడు సంవత్సరాలుగా మునిసిపాలిటీలో పెండింగ్‌లో వున్న సమస్యలపై ప్రత్యక్ష చర్యకు నోటీసు ఇవ్వాలని, ఎయిడెడ్ సమస్యలపై జిల్లాకలెక్టరుకు డి ఇ ఓ గార్కి నోటీసుఇవ్వాలని, పేకమిటీ తాత్కాలిక నివేదిక వెంటనే ప్రకటించాలని వివిధ తీర్మానాలు ఆమోదించారు. తొలుత పట్టణశాఖ కార్యదర్శి శ్రీ వి.వి.యల్. నారాయణ కృషి రిపోర్టు ఇచ్చారు.

**సంతాపం :** కల్వకుర్తి సమితిలో యు టి యఫ్. విస్తరణకు తీవ్రంగా కృషిచేసి ప్రస్తుతం ఉపాధ్యక్షులుగానున్న శ్రీ టి. రామకృష్ణారెడ్డి తండ్రిగారైన శ్రీ రామారెడ్డిగారు 27–9–78 న దివంగతులయ్యారు. 1–10–78 న సమితి సబ్‌కమిటీ సమావేశమై వారి కుటుంబానికి గాఢసంతాపాన్ని తెలియ జేసింది.

అర్లు, జడ్.పి. హైస్కూలులో పనిచేస్తూ 12–9–78 న అకాల మరణం పొందిన శ్రీ యల్. శరణప్పగార్కి హైదరాబాద్ జిల్లా శాఖ అధ్యక్షుడు శ్రీ యం. మార్కు అంత్యక్రియల సందర్భాన హాజరై తమ గాఢ సంతాపాన్ని తెలియ జేశారు.

## కలెక్టరుగారితో గూడూరు సెంటర్ రివ్యూ సమావేశం

22–9–78 న గూడూరు సబ్‌కలెక్టర్‌గారి కార్యాలయంలో సంఘ ప్రతినిధులతో జిల్లా కలెక్టర్‌గారు సమీక్ష సమావేశం జరిపారు. చర్చలలో జిల్లా కలెక్టర్, గూడూరు సబ్‌కలెక్టరు, జడ్.పి. కార్యదర్శి, పరిషత్ విద్యాశాఖాధికారి, కోట, వెంకటగిరి, గూడూరు, సూళ్లూరుపేట సమితుల బి. డి. ఓ. లు, విద్యావిస్తరణాధికారులు యు.టి.యఫ్. పక్షాన రాష్ట్రకార్యదర్శి శ్రీ కె. తిరుపాలు, జిల్లా ప్రధానకార్యదర్శి శ్రీ టి. కొండాచారి, కార్యదర్శి శ్రీ పి. అనంతం, కోట సమితిశాఖ అధ్యక్షులు శ్రీ కె. ఆదిశేషారెడ్డి, ప్రధానకార్యదర్శి శ్రీ షేక్ పాజ్జాన్, ఉపాధ్యక్షులు శ్రీ కె. సుందరరామయ్య, శ్రీ ప్రభుదాస్‌గార్లు, వెంకటగిరి, గూడూరు సమితి శాఖల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పాల్గొన్నారు.

కోట సమితిశాఖ యిచ్చిన జిల్లా సమితిస్థాయి సమస్యలపై ప్రధానంగా చర్చ జరిగింది. డి.టి.ఓ గారి ఆఫీసునుండి ప్రతి నెల 25వ తేదీకి లెటర్ ఆఫ్ అథారిటీ బి.డి ఓ. ఆఫీసులకు చేరాలని, ట్రయినింగుకాని భాషా పండితులకు ఇంక్రిమెంట్లు మంజూరుచేయాలని, పి ఎఫ్. అకౌంట్లు సరిజేయాలని, 1970 లో ఎన్నికల డ్యూటీ చేసినవారికి 30 రోజుల లీవు క్రెడిట్ చేయాలని, స్టేషనరీ సప్లై చేయాలని, స్వీపర్లకు రు. 15 లు ఇవ్వాలని సంఘం తరపున డిమాండు చేయటం జరిగింది. అన్ని సమస్యలు సత్వరం పరిష్కరించాలని కలెక్టరుగారు ఆదేశించటం జరిగింది.

## నర్సంపేట సమితి సమన్వయ సమావేశం

23–9–78 న సమితి కార్యాలయంలో శ్రీ బి. డి. ఓ గారి అధ్యక్షతన సమన్వయ సమావేశం జరిగింది. దానిలో స్పెషల్ ఆఫీసర్ శ్రీ ఇక్బాల్ అహ్మద్, శ్రీ యం. ఓంకార్(యం యల్.ఎ.) సమితి మేనేజర్, యు. టి. యఫ్. సమితిశాఖ తరపున అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు శ్రీ యం. సుందరయ్య, శ్రీ వి. వీరాస్వామి జిల్లా శాఖ తరపున శ్రీ జి. పుల్లయ్య మొదలగువారు పాల్గొన్నారు.

ఆ సమావేశంలో కొన్ని ప్రధాన నిర్ణయాలు చేయబడ్డాయి. ఉపాధ్యాయుల సౌకర్యం దృష్ట్యా అదనంగా మరికొన్ని పేయూనిట్లు ఏర్పాటు చేయడానికి, ఏకోపాధ్యాయ పాఠశాలలకు తక్షణం ఫర్నిచర్ సమకూర్చటానికి, అవసరమైన స్కూళ్ళకు స్వీపర్లను నియమించటానికి, 77–78 పోస్టేజి మొత్తాలు ఇవ్వటానికి, సమితిలో ఖాళీ స్థానాలను జడ్. పి. నుండి అలాట్ చేయబడిన వారిలో నింపటానికి రిటైరైన టీచర్లకు సి. పి, యఫ్. బి. యఫ్ మొత్తాలు త్వరగా ఇప్పించటానికి, హాఫ్ ఎ మిలియన్ టీచర్లకు 1–1–76 నుండి వేతనాలు ఇవ్వటానికి మొత్తం 23 సమస్యలు చర్చించబడి తగు నిర్ణయాలు తీసుకోబడ్డాయి.

సమితిలో గల ఉపాధ్యాయ సంఘాల అధ్యక్ష కార్యదర్శులు సమిష్టి నిర్ణయాలలో కొంతమంది టీచర్ల బదిలీలు జరిగాయి.

**గన్నవరం సమితి :** 24–9–78 శ్రీ బి. వేణునాధం అధ్యక్షతన సమితిశాఖ కార్యవర్గ సమావేశం జరిగింది. ప్రధాన కార్యదర్శి శ్రీ కె.ఎ. సత్యనారాయణమూర్తి సమర్పించిన నివేదికలు చర్చానంతరం ఆమోదింపబడ్డాయి చర్చల్లో సర్వశ్రీ రంగాచార్యులు బుచ్చిరాజు, యస్. వెంకటేశ్వర్లు, వి. ప్రకాశరావు, వై. సత్యనారాయణమూర్తి గార్లు పాల్గొన్నారు.

## ఎల్లికల్లులో పాఠశాల నూతనభవన ప్రారంభోత్సవం

15-10-78 న మ. నగర్ జిల్లా కల్వకుర్తి తాలూకా ఎల్లికల్లులో పాఠశాల నూతన భవన ప్రారంభోత్సవాన్ని శ్రీ కె. పరశురామారెడ్డిగారు జరిపారు. ఆ సందర్భంగా మాజీ ఉపాధ్యాయుల్ని సన్మానించారు. ఆ సభకు శ్రీ బి డి ఒ అధ్యక్షత వహించారు. ప్రధానోపాధ్యాయులు శ్రీ యం. సుదర్శనాచారిగారు పాఠశాల నివేదికను సమర్పించారు.

**సన్మానం :** తూ. గో. జిల్లా ముమ్మిడివరం సమితికి చెందిన టి. మూలపాలెం ప్రాథమిక పాఠశాలలో పనిచేస్తున్న యు.టి.యఫ్ కార్యకర్త శ్రీ కె నాగేశ్వరరావుగార్కి జిల్లా స్థాయి అవార్డువచ్చిన సందర్భంగా తొత్తరమూడి సెంటర్ ఉపాధ్యాయులు 23-9-78 న సెంటర్‌లో ఘనంగా సన్మానించారు.

**పత్తికొండ సమితి :** 15-9-75న సమితి సమన్వయ సమావేశం జరిగింది. యు టి.ఎఫ్.తరపున ప్రధానకార్యదర్శి శ్రీ ఎం. నర్సప్ప హాజరై 12 సమస్యలను ఎజెండాకు సమర్పించారు ఆఫీసు పక్షాన బి డి ఓ; ఇ ఓ (విద్య)గార్లు హాజరయ్యారు. పి ఎఫ్. స్లిప్పులు, టెంపరరీ టీచర్ల సర్వీసు క్రమబద్ధంచేయుట మొదలగు సమస్యలు ఆ సమావేశంలో చర్చించబడినవి. అధికారులు సావధానంగా విని సమస్యా పరిష్కారానికి సుముఖత తెలిపేరు.

**వీడ్కోలు :** 31-7-78 న పి. కోటకొండ సహ ఉపాధ్యాయులైన శ్రీ ఎ ఇబ్రాయేలు పదవీ విరమణచేసిన సందర్భాన స్థానిక యు, పి. స్కూలులో వీడ్కోలుసభ ఏర్పాటుచేసి వారి సేవల్ని కొనియాడటం జరిగింది.

**తాళ్ళరేవుసమితి :** 15-10-78న శ్రీ యం. శ్రీరాములు గారి అధ్యక్షతన సబ్‌కమిటీ సమావేశం జరిగింది. ప్రధానకార్యదర్శి శ్రీ అబ్దుల్ రహమాన్ నివేదికసమర్పించారు. జిల్లాసంఘ కార్యదర్శి శ్రీ జి. చిట్టియ్యగారు హాజరై సందేశమిచ్చారు. ఎన్యూమరేటర్లుగా నియమింపబడిన వారికి ఒక నెల ఎరండ్‌లీవు మంజూరుచేయాలని, వారి రెమ్యూనరేషన్ ఓటుకు 10 పైసలు పెంచాలనీ తీర్మానించారు. రాజానగరం సమితి ఉపాధ్యాయుల ధర్నాను బలపరుస్తూ మద్దతు ప్రకటించారు.

**ఆకివీడు సమితిశాఖ :** శ్రీ యస్. ఆశీర్వాదంగారి అధ్యక్షతన 24-9-78 న సమితిశాఖ కార్యవర్గ సమావేశం జరిగింది. ప్రధాన కార్యదర్శి శ్రీ జి. రాఘవరాజు సమర్పించిన నివేదిక చర్చానంతరం ఆమోదింపబడింది. జిల్లా కార్యదర్శి శ్రీ ఎ. శ్రీరామమూర్తి హాజరై సందేశమిచ్చారు. పిదప కంటింజెన్సీలు ఏకోపాధ్యాయునికి రు. 5 ల చొప్పున ప్రతి ఉపాధ్యాయునికి రు. 2 చొ॥న, మేక్జిమం రు. 15 లకు పెంచవలసినదిగాను, స్వీపింగ్‌ఛార్జి రు. 10 లకు పెంచాలని తీర్మానాలు ఆమోదించారు.

**పిచ్చాటూరు సమితి :** చిత్తూరు జిల్లా, పిచ్చాటూరు సమితిశాఖ శ్రీ శ్రీనివాసులశెట్టిగారి అధ్యక్షతన 1-10-78న సమావేశమై అధ్యక్షులుగా శ్రీ కె జాన్ లూథర్, ప్రధాన కార్యదర్శిగా శ్రీ ఆర్. రామచంద్రరాజు ఉపాధ్యక్షులుగా, శ్రీ యన్. గంగయ్య, శ్రీ టి. సుబ్రహ్మణ్యం, కార్యదర్శులుగా శ్రీ ఎ. ఆనందం, శ్రీ సి. ఆనందప్రసాద్ మరి నల్గురు కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నారు.

**ఉలవపాడు సమితి శాఖ :** సమితి శాఖ కార్య వర్గ విస్తృత సమావేశం 14-10-78 న సింగరాయకొండలో శ్రీ డి. సుబ్బారావు అధ్యక్షతన జరిగింది. ప్రధాన కార్యదర్శి శ్రీ యం. కోటయ్య సమర్పించిన నివేదిక చర్చించి ఆమోదించిన పిదప శ్రీ డి. రామరెడ్డి (కార్యదర్శి, యు.టి.యఫ్.) జిల్లా కృషి రిపోర్టు ఇచ్చారు జిల్లా మహాసభల్ని నిరాశాల సేకరణద్వారా దిగ్విజయం చేయాలని, సభ్యత్వ క్యాంపెయిన్ వెంటనే సాగించాలని, భవననిధికి రు. 500/- పంపాలని తీర్మానించారు.

